# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine
from The Telugu Fine Arts Society, Inc.





[redacted]

Bulk Rate
US Postage
[redacted]

Address Correction Requested

DECEMBER 1996

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)

**Tel: (908) 205-1515; Fax: (908) 205-1516**

email: absil@aol.com

**On other days by appointment only**

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన


మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

***On Other Days By Appointment Only***



**From The President ...** **December 1996**

Dear Members/Guests:

The second annual Kuchipudi Dance Competitions were held successfully on November 23, 1996 at New Brunswick High School, New Brunswick, New Jersey. A report about the competitions is included after my report on this page. This year, we have participants from four states, namely, New Jersey, New York, Maryland and Pennsylvania. We congratulate the winners Shilpa Reddy, Pavani Guntur and Lakshmi Reddy. We also wish to express our sincere thanks to three judges: Pallavi Sivakumar, Indira Sree Ram and Sudha Devulapalli. We plan to continue to have these competitions annually and would seek advise from Kuchipudi dance teachers to help us grow this event. Please contact us with your suggestions.

Three main cultural events followed the competitions. Mr. Tangirala's SWARALAHARI gave a marvelous light music concert. This was followed by a thrilling Kuchipudi dance recital by Pallavi Sivakumar of Detroit. She was a student of Smt. Uma Rama Rao of Hyderabad, India. The program was concluded with a humorous skit "Pelli Chesi Chudu" in three languages - Telugu, Hindi and English - directed by Sri Mallela Rama Murthy. In conclusion, the program was rich in content but poor in attendance!

**Rama K. Jonnada**
**President, TFAS**

## A REPORT ON 2nd ANNUAL KUCHIPUDI DANCE COMPETITIONS

On November 23, 1996, the second annual Kuchipudi Dance Competitions under the auspices of our Telugu Fine Arts Society were held at New Brunswick High School, New Brunswick, New Jersey. Participants to this competition came from New Jersey, New York, Maryland and Pennsylvania. They are :

1. Anitra Das, New Jersey
2. Ajanta Jonnalagadda, New York
3. Praveena Peruchuri, New York
4. Priya Nori, New York
5. Rohini Prabhu, New York
6. Lakshmi Reddy, Maryland
7. Shilpa Reddy, Pittsburgh, Pennsylvania
8. Pavani Guntur, Monroville, Pennsylvania

Shilpa Reddy received first prize and gold medal, courtesy of Vemuri Chandravati Trust; Pavani received second prize and a silver medal, courtesy of Shanthi Travels; and Lakshmi Reddy received third prize and a silver medal, courtesy of Rama K. and Savitri Jonnada.

Judges for this event are Pallavi Sivakumar (Michigan), Indira Sree Ram (Long Island, New York) and Sudha Devulapalli (New Jersey). All the participants and their parents deserve hearty congratulations.

**- Padma Priya Channamsetti, Moristown, NJ**

---

## Love

-Suneetha Vankayalapati, Rockville, MD

Love is dense if you are intense
Love is friendship which honours your friendship
Love forgives you if you are a bit dishonest
Love welcomes you if you are kind
Love soothes when it is unbearable
Love is sad when you are unhappy
Love celebrates when you are joyous
Love neither argues nor fights
Love merely worships the mind and all the beauty it has
Love is a precious gift
Love, when shown the right way, can keep anyone happy all through the way

# తెలుగు జ్యోతి

**********************************

సంపుటి:13 డిసెంబరు 1996 సంచిక: 12

**********************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

**450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి

**Board of Trustees 1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Av.
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
e-mail: jonnada1
@chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 West End Av. # 60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P : (908) 238-1681
F: (908) 613-8842

**Committees**

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: 914-838-0840
e-mail: dsr@vnet.ibm.com

*Telugu Jyothi Publshing*
Mr. Diwakar Peri
(908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908)-463-0876
F: (908)-463-1221
e.mail:raghu@webspan.net

**Associate Editor**
Dr. Murty Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086
**email: murtypbhavaraju @worldnet.att.net**

## మామాట

ఈ సంచికలో సుధేష్ణ, పి.వి.జి., ప్రసాద్ వారి రచనలను వారే టైపు చేసి పంపినందుకు ధన్యవాదాలు. అక్షరాలు (fonts) వేరు, వేరుగా ఉన్నా మా శ్రమ ఎంతో తగ్గుతుంది, అవకాశం ఉన్న రచయితలు తమ రచనలను టైపు చేసి పంపగలిగితే.

అయితే టైపు చేసే రచయితలు కొన్ని సలహాలు పాటించాలి. పేజి నాలుగు వేపుల మార్జిన్ సగం అంగుళం (0.5inch) ఉండాలి (అంతకంటె ఎక్కువైతే చోటు వృధా). మరీ పెద్ద అక్షరాలు కాకుండా (ఉదాహరణకి తెలుగు జ్యోతి చూడండి), మధ్యమధ్యలో ఎక్కువ చోటు వదలకుండా, 'లేసర్' లో నల్ల(dark)గా ప్రింట్ చెయ్యండి.

రచనలు రెండు, మూడు టైపు చేసిన పేజీలు వచ్చేలా ఉంటే ఎక్కువ రచనలను ప్రతి సంచికలోను ప్రచురించడం కుదురుతుంది. పెద్ద (మూడు పేజీల పైన) రచనలను వేయడానికి నేను మట్టుకు సంకోచిస్తాను. అవి వేస్తే మిగిలిన రచనలకు చోటు కుదరదని.

జ్యోతిలో వేయదగిన మీ కుటుంబ విశేషాలను 1/4 పేజి (3.25 X 4.75 inches) లో వచ్చేలా మీరే క్లుప్తంగా టైపు చేసి పంపుతే తెలుగు జ్యోతి విలేఖరులకి (అంటే మాకే) పని తగ్గుతుంది... మరి మాది ఉచితవృత్తి కదా! ఇతర కార్యక్రమాలూ, ప్రకటనలు కూడా మీరే క్లుప్తంగా వ్రాసి పంపితే బాగుంటుంది, పది పేజీల వార్తాపత్రికల బదులు.

చేతితో వ్రాసిన రచనలు కుదురుగా, లైన్లున్న కాగితాల మీద, విడివిడిగా వ్రాస్తే మాకు టైపు చెయ్యడం సులభం, తప్పులు కూడా రావు.

ఇక చివరిది, కష్టమైన ప్రశ్న-- ఎటువంటి రచనలు వ్రాయాలని. జ్యోతిని చూస్తే మీకే తెలుస్తుంది. అమెరికాలో ఉంటూన్న తెలుగువారికి సంబంధించినవి, ఈ సంఘంలో వచ్చే సమస్యలను ఎదుర్కోడానికి ఉపయోగించేవి, కథలు, పద్యాల రూపంలో మంచి సందేశాలు ఇచ్చేవి <u>నాకు</u> ఇష్టమైన రచనలు. మరి మీరేమంటారు?

– మూర్తి భావరాజు

ముఖచిత్రం:

**Seasons Greetings**

## విషయసూచిక

| | | |
|---|---|---|
| From the President... | | 3 |
| Kuchipudi competitions... | Padma Chinnamsetti | 3 |
| Love.............................. | Suneetha Vankayalapati | 3 |
| మా మాట.............................. | | 4 |
| How to survive in the year 2001....... | | 5 |
| హైదరాబాదు లేఖ .................. | ముదిగొండ శివప్రసాద్ | 7 |
| ఆంతర్యం .............................. | శాంతి | 7 |
| తృప్తి .............................. | శాంతి | 7 |
| బంగారు పాపాయి .................. | ఒగేటి ఇందిరాదేవి | 8 |
| కైవల్యము .............................. | సుధేష్ణ | 11 |
| ఇరుగు–పొరుగు .................. | మద్దూరు లక్ష్మీనరసింహారావు | 18 |
| తస్లీమా నజరీన్ కవితలు .......... | పి.వి.జి. | 19 |
| ఆనంద నిలయం .................. | హైమావతి చిరువోలు | 25 |
| నేను .............................. | వేణు దశిగి | 26 |
| సాహిత్య సమూహం విశేషాలు ... | కలశపూడి శ్రీనివాసరావు | 27 |
| భారతీ విభవం .................. | సుప్రభ | 27 |
| ప్రేమ పిలుపు .................. | పి. రాజ్యలక్ష్మీ రంగారావు | 27 |
| మెఱపులు .............................. | వేమూరి వేంకట రామనాధం | 28 |
| Matrimonials .................. | | 33 |
| అంతర్లోకన .............................. | ప్రసాద్ తుములూరి | 34 |

<u>EDITORIAL COMMITEE:</u> Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Dr. K. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Laxminarayana Tangirala.

+++++++++++++++++++++++++++++++++++++++++++++++

ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

*****************************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

=====================================

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.

=====================================

# SPECIAL ISSUE OF TELUGU JYOTHI:
# HOW TO SURVIVE IN THE YEAR 2001

By Rama K. Jonnada, Morristown, NJ

TFAS is making plans to publish a special issue of Telugu Jyothi in March/April 1997 with a theme: "HOW TO SURVIVE IN THE YEAR 2001?" Impetus for this project came from the rapidly changing business climate and its impact on various professions and businesses of interest to our members and the community at large.

We plan to organize articles in the special issue into five groups.

Group 1: Factors contributing to changes in market forces
Group 2: Consultancy Services
Group 3: Health Services
Group 4: Business Sector
Group 5: Computing and Communications sector

We are soliciting articles from experienced professionals and business people for this special issue. We indicate below topics that could be covered in various groups:

+ ***Group 1:*** *Factors contributing to changes in market forces*

+ Global Village: Multinationals
+ Global Village: Communications
+ Trends in U.S. Economy
+ Downsizing/Out-sourcing
+ SOHO(Small Office/Home office)
+ Financial Services/Investments/Venture Capital
+ Managed Health care
+ Retirement plans/Mutual funds

+ **Group 2**: *Consultancy Services*

+ Business Consultants
+ Tax Consultants
+ Financial Consultants
+ Legal Consultants

+ **Group 3:** *Health Services*

+ Physicians
+ Health Professionals (other than physicians)
+ Pharmacists
+ Pharmaceutical Industry

+ **Group 4**: *Business sector*

+ Real Estate
+ Hospitality & Travel
+ Retail Trade
+ How to start your own business
+ Personal experience of business owners
+ Potential business opportunities
+ Business opportunities abroad including India
+ How to raise venture capital

+ **Group 5:** *Computing & Communications*

+ Computer professionals
+ How to do business using Internet

We provide following guidelines for preparation of articles in Groups 2 thru 5.

+ Description of profession/business
+ Qualifications/Skill sets required for entry
+ Profession/Business environment in 1980s
+ Impact of current market forces on profession/business
+ Future trends in profession/business in year 2001 and recommendations for survival

TFAS has plans to follow this special issue with two or three seminars in selected fields, and begin a process of building professional networks ala Business Exchange Program of Chamber of Commerce.

We are seeking very active participation of interested members in this very important project. We seek advice, guidance, articles and any other form of help that can make this endeavour a great success. Any one interested in this project can contact me:

Rama K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960.
Phone : (201) 267-1764

---

**TFAS home page URL address:**

**http://shell.idt.net/~jonnada1**

Panasonic Littmann™ SHARP CROSS®

Nintendo® SONY Moulinex aiwa SEIKO

PARKER CITIZEN CASIO Canon PRESTO®

AMPLE FREE PARKING

# BUY RITE ELECTRONICS

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars

Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage

Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

We thank you for your continued patronage

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**
•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India
**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Oster American Tourister Samsonite TDK GLUCOMETER ENCORE DIABETES CARE SYSTEM LIFESCAN

# హైదరాబాదు లేఖ

దసరాలకు బాగా వర్షాలుపడి ఆస్తినష్టం జరిగింది–ముఖ్యంగా ప్రకాశంజిల్లాలో. రాష్ట్ర ఎసెంబ్లీకి లక్ష్మీ పార్వతి ఎన్నిక కావటం ఆంధ్రరాజకీయాలలోకొత్త మలుపు. కాంగ్రెసుపార్టీ రాష్టంలోనూ మొత్తం దేశంమీద ఇంకా బలహీనమయింది. పి.వి.స్థానాన్ని ,సీతారాం కేసరి ఆక్రమించారు. ప్రాంతీయ పార్టీలు బలపడుతున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికలు పూర్తి అయిన తరువాత మళ్ళీ రాష్ట్రపతి పాలన విధించడం విచారకరం. రాష్ట్రపతి హైదరాబాదు వచ్చి కొన్ని వారాలు ఉండి వివిధ దేవాలయాలు దర్శించారు. ప్రపంచ తెలుగు సమాఖ్య వారి సమావేశాలు డిసెంబరు చివరివారంలో జరిపేటందుకు సన్నాహాలు హైదరాబాదులో మొదలైనాయి. వరదల కారణంగా నవంబరు ఒకటి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలు వైభవంగా జరుగలేదు. నంది (ఫిలిం) ఎవార్డుల ఉత్సవాలు కూడా వాయిదా పడ్డాయి. తెలుగులో చారిత్రకనవల పుట్టి నూరేండ్లు దాటాయి. ఆ సందర్భంగా "మేడారం సారక్క–సమ్మక్క" ల గ్రంథావిష్కరణంతో శతాబ్ది ఉత్సవాలు ప్రారంభమైనాయి. పోస్టల్, టెలికం శాఖలవారి సమ్మె దేశంలో సంచార విభాగాలను అస్తవ్యస్తం చేసింది. బహుజన సమాజ్ వాదీ పార్టీ నాయకుడు కాన్షీరాం, జర్నలిస్టులను కొట్టడం పెద్దసమస్యగా చేసింది. గుజరాత్‌లో బి.జె.పి. తిరుగుబాటు నాయకుడు వాఘేలా మంత్రివర్గం కాంగ్రెసుమద్దత్తుతో, డిఫెక్టర్లతో కలిసి ఏర్పాటుచేశాడు.

'భక్తి–ముక్తి' మానస ఆర్ట్ థియేటర్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శరన్నవరాత్ర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. వేమూరి వేంకటేశ్వర శర్మ గారు రచించిన "దేవీ భాగవత కథలు"– గ్రంథావిష్కరణ జరిగింది– శ్రీ రామారావు, శ్రీ నరసింహాచార్య కార్యక్రమం 'దసరా కదంబం' నిర్వహించారు. హైదరాబాదులో తూర్పుప్రాంతంలో పాలరాతితో అత్యంత సుందరమైన అష్టలక్ష్మీ మందిరం నిర్మించారు. అందులోని దసరా వేడుకల సందర్భంగా విశ్వవాణి మ్యూజిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మీకృష్ణ తానే వీణ వాయిస్తూ శాస్త్రీయ సంగీతం విన్పించడం జనరంజకంగా ఉంది. రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారు నవదుర్గల కూచిపూడి నృత్యప్రదర్శన కార్యక్రమాలు తొమ్మిది దినాలు ఏర్పాటుచేయడం జనరంజకంగా ఉంది. శ్రీ కిషన్ రావు గారు, శ్రీమతి కల్యాణమ్మ గార్ల నేతృత్వంలో సాంస్కృతిక వ్యవహారాల శాఖ చాలా ప్రశంసలను అందుకుంటున్నది. ఐతే వెనుకటివలె రాష్ట్రప్రభుత్వం నిధులకు భారీగా విడుదల చేయడంలేదు. మొన్నటి వరదలవల్ల 550 కోట్లు నష్టంవచ్చినట్లు, రాష్టం కేంద్రసహాయాన్ని అర్థించింది. హైదరాబాదులోని ప్రముఖ ఆధ్యాత్మిక సాంస్కృతిక సంస్థ 'తపోవన్' తన 21వ వార్షికోత్సవాలు విజయవంతంగా జరుపుకున్నారు. దీని సంస్థాపక అధ్యక్షులు, వి.జగన్నాథరావు గారు 80 సంవత్సరాలు దాటిన యువకుడు. గుంటూరునుండి విశ్వయోగి శ్రీ విశ్వంజీ దసరాలకు హైదరాబాదువచ్చి సత్సంగాలు నిర్వహించారు. పాప్ సింగర్ మైకేల్ జాక్సన్ ఇండియా వచ్చి సంచలనం సృష్టించాడు.

ఢిల్లీలో 'డెంగి' అనే నూతనరోగం ప్రవేశించి వందలాదిమందిని పొట్టన పెట్టుకుంది. ప్రముఖ శిల్పి, చిత్రకారుడు, పి.టి.రెడ్డి, ప్రముఖపండితుడు ఆర్యసమాజ నాయకుడు గోపదేవశాస్త్రి, మాజీమంత్రి మొక్కపాటి వెంకటేశ్వరరావు, మాజీమంత్రిణి, మాగంటి వరలక్ష్మి (ఈమె చలన చిత్ర నిర్మాత, మాజీమంత్రి, రవీంద్రనాథ్ చౌదరి గారి భార్య) కన్నుమూశారు.

ఇటీవల కర్నూలులో బాలసాయిబాబా అనేవారు వెలిసి పుట్టపర్తి బాబా లాగే మంత్ర తంత్రాలు, విభూతులు ప్రసాదిస్తున్నారు. (వీరిజుట్టు, గౌను కూడా వారి పద్ధతిలోనే ఉంది.) పదవిని నిలుపుకోవటం కోసం సెక్యులరిష్టు దేవగౌడ వందలకోట్లు ఖర్చు పెట్టి మహాచండి యాగం నిర్వహిస్తున్నారు..

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647/132 బి–సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ–హైదరాబాదు

---

## ఆంతర్యం

తెల్లని కిరణాల్లా
స్వచ్ఛంగా
కంటికి అగుపించే మనుష్యుల్ని
నా హృదయ పట్టకంతో
విశ్లేషిస్తే
వారిలో –
ఎన్ని రంగులో!!!!

– శాంతి
New Jersey

## తృప్తి

కోరికల కొండల ఆవల
నింగీ, నేలా కలిసే అంచున
అందంగా నిలబడి ఉన్న
తృప్తిని చూసి,
అందుకొందామని
వెర్రి ఆశతో పరిగెడితే....
ఎన్ని కొండలు దాటినా
తృప్తికీ, నాకూ
మధ్య దూరం తరగడం లేదు.

అలసి, విసిగి
వెను దిరిగిన నేను
ఒక్కమారు నాలోకి
త్రొంగి చూసాను.
చిత్రం!
అది
నాలోనే నిండుగా ఉంది.

– శాంతి
New Jersey

# బంగారు పాపాయి

ఒగేటి ఇందిరాదేవి, Hyderabad, AP

"బంగారు పాపాయి బహుమతులు పొందాలి-పాపాయి చదవాలి మా మంచి చదువు-ఏదేశమేగినా ఎందుకాలిడినా ఎవ్వరీ పాపనుచు ఎల్లరడగాలి-తెలుగుదేశము నాది, తెలుగు పాపను నేను అని పాప పాడితే పాములే ఆడాలి, మా పాప పలికితే మధువులే కురవాలి....." కూతుర్ని ఉయ్యాల్లో పడుకోబెట్టి పాడుతోంది వనజ. వెనుకనుండి చప్పట్లు వినబడినాయి. గిరుక్కున వెనక్కి తిరిగింది. రమేష్ నవ్వుతూ చప్పట్లు కొడుతున్నాడు.

"మీ రెప్పుడొచ్చారు?" "మామూలు టైముకే వచ్చాను. కన్నబిడ్డను చూసి తమరెంత మురిసిపోతున్నారో కన్నులారా కాంచాను." "దొంగతనంగానా? ఆయ్!" అని ముద్దుగా భర్తని కోప్పడుతూ కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది వనజ. "ఏమిటో పాప పుట్టాక నా బతుకే మారిపోయింది కదా. పూర్వం అయితే టిఫిన్ లేకుండా ఉత్త కాఫీ ఇచ్చేదానివా అసలు?" "సారీ అండి, పాపతో ఏపనీ తెమలటంలేదు. వీలైతే రేపు చేస్తానేంటిఫిన్" అతని క్రాఫ్ సరిచేస్తూ గోముగా అన్నది వనజ. "ఆ, ఇంకోళ్ళు పుడితే అసలు ఈ కాఫీ కూడా ఇస్తావో లేదో-" "ఛీ-పొండి-మరీ వేళాకోళంగా ఉంది మీకు." ఇంతలో ఉయ్యాలలో ఉన్న సుస్మిత కేరుమంది. "నాతల్లే! నా బంగారే! నిన్ను పట్టించుకోవటంలేదని కోపమొచ్చిందా? మరి మీ నాన్న వచ్చారా? నేను వంట చేసుకోవాలా? అని ముద్దుచేస్తూ పిల్లని ఎత్తుకుని తండ్రి చేతికిచ్చింది వనజ.

రమేష్‌కి నవ్వొచ్చింది. "నీకు గుర్తుందా వనజా మనపెళ్ళిలో బొమ్మనప్పగించటం, పురోహితుడు గుడ్డ ఉయ్యాల్లో చెక్కబొమ్మని వేసి ఊపుతూ వసంతం పోశాడు. ఆబొమ్మ నెత్తుకోమని నీచేత నాకిప్పించబోయాడు "నువ్వే ఎత్తుకో, నేను ఆఫీసుకెళ్ళాలి" అనమన్నాడు నన్ను."నేను వంటచేసుకోవాలి మీరే ఎత్తుకోండి" అనిపించాడు నీచేత. అమ్మలక్కలందరూ ఒకటేనవ్వులు-మా అక్కయ్యని పిలిచి "పట్టెనిస్తావా? పాడి ఆవునిస్తావా తమ్ముడూ" అని నన్ను అడగమన్నాడు. నన్నేమో పట్టెనీ పాడిఆవునీ రెండింటినీ ఇస్తాననమన్నాడు. నువ్వు పెళ్ళికూతురిని అనికూడా మరిచిపోయి "మేనరికాలు మంచివికావండి, కావలిస్తే ఇంకో రెండు ఆవులిస్తాంగానీ" అన్నావు. "బావుందమ్మా మరదలు పిల్లా! నువ్వు అన్నేసి ఆవుల్ని ఇస్తే బొంబాయిలో మా ఎపార్ట్‌మెంట్‌లో ఎక్కడ కట్టేసుకోం? అంది మా అక్కయ్య. మళ్ళీ అందరూ నవ్వారు. పెళ్ళికూతురు చలాకీ అయినదే అన్నారు.......

"సారూ! ఎక్కడికో వెనక్కెళ్ళి పోయారు." ముద్దుగా భర్తను వెక్కిరిస్తూ కూతుర్ని ఎదకి హత్తుకుంది వనజ.

"ఏమోయ్! నా కూతుర్ని పెద్ద చదువులు చదివిస్తాను. ఇందాక నీవు పాడినట్లుగా ఫారెన్ పంపిస్తాను. డాన్సూ, సంగీతమూ నేర్పిస్తాను." అన్నాడు రమేష్.

"గాలిలో మేడలు కట్టకండి మహాశయా! మన అంతస్థు చూసుకొని చెయ్యాలి ఏదైనా-ఇంతాచేసి పిల్లని చివరికి ఒక అయ్యచేతిలో పెట్టాలి. తప్పదు గదా- ఆ అయ్యావాళ్ళ అమ్మా నాన్నలు మన అమ్మాయిని బాగా చూసుకుంటే, అదే ఘనం."

"ఇంకా పిల్లపెళ్ళికి చాలా టైముందిలే. ఈరోజుల్లో అమ్మాయిలు ఆకాశంలోకెగురుతున్నారు. పారాచూట్‌లోంచీ దిగుతున్నారు. కొండలెక్కుతున్నారు. కలెక్టర్లవుతున్నారు. పోలీసాఫీసర్లవుతున్నారు."

"కాదని నేనుమటుకు అంటున్నానుటండి. కూతురికి బాగా చదువు చెప్పించుకోవాలని నాకు మాత్రంఉండదా! కానీ మన ఆర్థిక పరిస్థితే......"

"డబ్బుసంగతి నేను చూసుకుంటాగా! నువ్వు ఇంటి సంగతి చూసుకో."

"అదే వద్దన్నది-ఇప్పుడేగా స్త్రీల సామర్థ్యాన్ని వేనోళ్ళ శ్లాఘించారు. పెళ్ళాం అందుకు మినహాయింపా" మూతి ముడుచుకుందామె.

"ఇంత అర్థం తీస్తావనుకోలేదు. పొరపాటైపోయింది. లెంపలేసుకోనా? ఇంతకీ ఏమంటావ్ నువ్వు?"

"నేనుకూడా ఉద్యోగం చేస్తానంటాను. మనకి ఇంకోళ్ళు పుడితే మీ ఒక్కరి జీతమూ చాలటం కష్టం అవుతుంది. ముందు వాళ్ళని బాగా చదివించి ఉత్తమ పౌరులుగా చెయ్యాలి. ఏదో, నాకూ డిగ్రీ ఉందిగా!"

"సరే! నీ ఇష్టం. మాతృమూర్తివి. సంతానంకోసం శ్రమపడతానంటున్నావ్. మంచిదేగా!" గంభీరంగా అన్నాడు రమేష్.

"ఆహా! ఏం ఫోజు? ఏం భాష?" కిలకిల నవ్వింది వనజ.

తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగంచేసి కష్టపడుతూ సుస్మితనీ ఆమె తమ్ముడు మనోజ్‌నీ బాగా చదివించారు. ఆటపాటల్లోనూ, చదువులోనూ గొప్ప ప్రజ్ఞాపాటవాలు కనబరిచింది సుస్మిత. ఉత్తమ విద్యార్థినిగా స్కూలునుంచీ కాలేజీనుంచీ ఎన్నికైంది. తల్లిదండ్రులు కలలు కన్నట్టే మంచి బహుమానాలు పొందింది.

ఐ.ఏ.ఎస్.కి వెళ్ళటానికి ప్రిపేరవసాగింది. ఇప్పుడే పెళ్ళి చేసేయాలి. లేకపోతే ఐ.ఏ.ఎస్. కు తగిన వరుణ్ణి తేవడం కష్టం అనుకున్నారు వనజారమేష్‌లు. వాళ్ళ ప్రయత్నం ఫలించి మంచి సంబంధమే దొరికింది. మామగారు పెద్దలాయరు. పెళ్ళికొడుక్కి పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయింది అప్పుడే. "మంచి ఉద్యోగంకోసం చూస్తున్నానండి. వస్తే అబ్బాయిని జాయిన్ చేస్తాను." అన్నాడాయన పెళ్ళి మాటలకి వచ్చినపుడు.

"మేం అంత ధనవంతులం కామండి, ఏదో కష్టపడి పిల్లల్ని చదివించుకున్నాం. అంతే. పైగా కట్నకానుకలివ్వడం మా అమ్మాయికి ఇష్టంలేదు." అని స్పష్టంగా చెప్పాడు రమేష్.

"మాయింటికొచ్చాక మాకోడలు ధనవంతురాలు కాక ఏమౌతుంది. చక్కని అమ్మాయి. బాగా చదువుకుంది. అంతకంటే కట్నాలు మాకేం కావాలి?" అని ఆయన నిండు మనసుతో సుస్మితను కోడలిని చేసుకున్నాడు.

కానీ అత్తగారు సహించలేక పోయింది. చదువుసంధ్యలు ఆమెకి విలువైనవి కావు. కట్నంరూపంలో వాకిలిదాకా వచ్చిన మహాలక్ష్మి వెనక్కితిరిగి పోయినట్లు ఫీలైందామె. డబ్బు ఇంద్రజాలంలాంటిది. అదొక అంతు తెలియని అగాధం. ఉన్నకొద్దీ ఇంకా కావాలనిపించే వ్యసనం అది.

ఐ.ఏ.ఎస్.కి వెళ్ళటం మాట అటుంచి సుస్మిత అసలు చదువే మర్చిపోయే పరిస్థితి ఏర్పడింది. అత్తగారు ఇంటిపనీ, వంటపనీ అంతా ఆ పిల్లకప్పగించింది. భర్త చూద్దామా అంటే అతనికి అసలు వ్యక్తిత్వంలేదు. తల్లిమాట వేదవాక్కు. మామగారికి కేసుల్తో క్షణం ఊపిరాడదు.

"ఏమ్మా, బాగా చదువుతున్నావా? ఐ.ఏ.ఎస్.లో నువ్వు తప్పకుండా సెలెక్ట్ కావాలి." అనేవాడు అప్పుడప్పుడు. ఇంట్లో ఆమె పడేబాధలు ఆయనకి తెలీదు.

ఒకరోజు మామగారు ఊరికెళ్ళారు. ఇదే అవకాశమనుకొని కిరసనాయిలు పోసి ఆమెని అంటించబోయారు అత్తగారూ, భర్త. మరుక్షణం కెవ్వుమని అరిచారు. కరాటేలో ప్రావీణ్యం సంపాదించిన ఆమె వాళ్ళిద్దర్నీ చెడుగుడు ఆడేసింది. అమాయకంగా, గంగిగోవులాగా తలొంచుకుని రోజంతా ఇంటిచాకిరి చేస్తూ నోరెత్తకుండా పడి ఉండే కొత్త పెళ్ళికూతురు సుస్మితకి అంత ధైర్యంఉందని వాళ్ళు ఊహించలేకపోయారు. భద్రకాళిలా విరుచుకుపడి వాళ్ళని చితకదన్ని, కట్టేసి, ఆ కిరసనాయిలు బట్టలతోనే వెళ్ళి పోలీసు రిపోర్టు ఇచ్చి పుట్టింటికొచ్చేసింది సుస్మిత.

సంగతి తెలుసుకుని మామగారు అక్కడికొచ్చారు. "తప్పైపోయిందమ్మా–వాళ్ళు నిన్నింత బాధపెడ్తున్నారని ఎప్పుడూ చెప్పనైనా లేదేం? పరిస్థితి ఇంతదాకా రానివ్వకపోదును కదా! నామొహం చూసి కేసు విత్‌డ్రా చేసుకోమ్మా–నా పరువుపోతుంది లేకపోతే!" అని అడిగారు.

"మీ పరువుతోపాటు నా పరువూ పోయినట్లే మామయ్యగారూ! కానీ ధర్మం విషయంలో వెనుకంజవేసే ప్రసక్తిలేదు. ఈరోజు వాళ్ళని వదిలేస్తే తర్వాత ఏం చేస్తారో! ఇంకో కోడల్ని తెచ్చుకొని ఆమెనీ చంపుతారేమో! అందుకే చట్టపరమైన శిక్షపడాలి. కొడుకులకీ, కూతుళ్ళకీ పెళ్ళిళ్ళు చేయబోయే వాళ్ళందరికీ కనువిప్పు కావాలి. డబ్బే పరమార్థమని మూర్ఖంగా భావించే యావన్మంది అత్తమామలకూ, భర్తలకూ ఇలాంటి శిక్ష పడితీరాలి. ఈ పోరాటంలో నేను విజయం సాధించాలని ఆశీర్వదించండి." అంటూ నమస్కారం చేసిందామె.

"అలాగే. కానీ నేను పేరున్న లాయర్ని. నన్ను ఎదిరించి నీకేసు తీసుకునే లాయరెవరు?" అడిగారాయన.

"ఎవరో ఉండకపోరు. ఏది ఏమైనా దోషులకి శిక్ష పడకుండా ఉండకూడదు." స్థిరంగా అంది సబల అయిన సుస్మిత........... ☆

---

* అప్పటికి శరత్ తొలిసారిగా వ్రాసిన నవల విడుదలై చాలా రోజులైంది. శరత్ అంటే గిట్టని ఓ వ్యక్తి ఒకరోజున ఆయనతో హేళనగా అన్నాడు.

"నువ్వు రాసింది ఒకే ఒక పుస్తకం ఐనప్పటికీ నువ్వు రచయితనని చెప్పుకుంటున్నావ్."

"చూడు మిత్రమా! నీకు ఒకే ఒక కొడుకు వున్నాడు. అయినా నీవు తండ్రినని చెప్పుకుంటున్నావు గదా! అలాగే నేను కూడా" అంటూ శరత్‌బాబు అంటించాడు మిత్రునికి.


# CALL INDIA FOR 59¢ / MIN

**ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.**

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

**SEND YOUR CHECK OR MONEY ORDER TO:**

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

**DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE**



# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

**CALL VIJAYA**
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
**(718) 523-4022**

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

# కైవల్యము

- సుధేష్ణ, La Plata, MD

లీనత పోర్చులో నిలబడి సంధ్యా సమయాన్ని తనను తానే మరచిపోయి పరికిస్తోంది. భర్త సారథి వచ్చి లీనత ప్రక్కనే నుంచుని అందమయిన అస్తమయ దృశ్యాన్ని తన్మయంగా తిలకించే లీనతను చూస్తు శ్రీ శ్రీ అద్వైతంలో వ్రాసినది

"ఆనందం అర్ణవమైతే, అనురాగం అంబరమైతే, అన్నాడు. లీనత వెంటనే అందుకుని

"అనురాగపు టంచులు చూస్తాం, ఆనందపు లోతులు తీస్తాం--, అంది.

వెనుదిరిగిపోతున్న పడతి పమిట చివర ఎగిరి కదలి పోతున్నట్టుగా, అసుర సంధ్యా సమయం అవని నుండి అనంతం దాకా, ఆరి పోయె ముందు హాసంలాగ- ప్రకాశవంతమైన సూర్యకాంతి సుప్రియానా రోడ్‌లోని గుడి శిఖరాన్ని తాకుతూ వెళ్ళి పోతోంది. అలా చూడ్డంలో లీనతకు ప్రశాంతము, ఆనందము అనిపిస్తుంది. యుగయుగాలుగా, తరతరాలుగా సకల జీవులు చూసె ఈసంధ్య - సృష్టి లయలకనుకూలంగా కదలి పోతూనే ఉంటుంది. లీనత దీర్ఘ నిశ్వాతీసుకుంది. ఆ పక్కనే ఉన్న సారథి

"ఆ నిట్టూర్పు ఎందుకో!" అన్నాడు.

"నిట్టూర్పా ! కదలి పోయిన జీవితం గుర్తుకు వస్తోంది."

చేయెత్తి చెట్ల మాటున కనిపించె ఇళ్ళను చూపిస్తూ, "అటు చూడు! ఆనాడు నువ్వు పడిన శ్రమ గుర్తుందా! ఆనాటి నీ ఆలోచనల ఫలమే కదా ఈ కన్నుల విందైన జన సందడి, ఆ పార్కు అందులో ఆ చిన్నారి పాపలకు ఆడుకునే వసతులు, ముందు తరాన్ని చూసి మురిసి పోయె పెద్దలు, పెంచిన పెద్దలకు సౌకర్యాలను కలిగించలేదే అని బాధపడే తరానికిది ఉపశమనాలయం. అందరిని ఆదరించె అమర లోకం." సంతృప్తిగా అన్నాడు.

"నేను చేసిన దానికంటె మీరు నన్ను ప్రోత్సహించి చేయించి నపుడు- అనుకున్న దానికంటె అద్భుతంగా పనులు జరిగాయి. మంచి మనసుతో మొదలు పెట్టిన ప్రాజెక్టులు ఆత్మీయతను పెంచుకుంటూ, అనురాగాలను పంచుకుంటూ, అనుభవాలను యువతరానికి పంచి పెడ్తూ ఈనాటికి ఎనలేని శక్తితో ముందుకు కదులుతున్నాయి. నలుగురిలో పేరు కోసము, మెప్పు కోసము కాక మానవాభి వృద్ధి కోసం చేసిన కృషికి ఫలితం తప్పక లభిస్తుంది. ఆరోజుల్లో అనుభవం లేని నేను---ఇప్పుడు వేరు. అంధకారంలో ప్రాజెక్టు మొదలు పెట్టి నా అది అమలులోకి వచ్చేసరికి అమర లోకంలోకి వచ్చినట్లున్నది." అంది.

పొడుగ్గా, సన్నగా ఉండే లీనత మొహానికి బాబ్డ్ హెయిర్ ఒక నిండుతనాన్ని ఇచ్చింది. ఎప్పుడూ ఎనర్జెటిక్‌గా ఉండే లీనత అలా పోర్చులో ఆ సమయంలో సంధ్యా వందనం చేసె యోగినిలా ఉంది. ప్రతి మనస్సులో ఒక ప్రభాతం .

"నీ జీవితంలో ఒక ముఖ్యమైన నిర్ణయం చేయాల్సిన రోజులవి కదూ!" లీనత చేతిని తన చేతిలోకి తీసుకుని ప్రేమగా నిమురుతూ అన్నాడు. మరుక్షణంలోనె ఆత్రుత నిండిన కంఠంతో లీనతను చూస్తూ, "నీకిష్టమైన డెసిషన్‌నే తీసుకున్నావు కదూ! చెప్పు!! " అన్నాడు. సారథి వైపు దీక్షగా చూసింది. కాల చక్రం వెనక్కి తిరిగి నెమ్మదిగా కదులుతోంది. ******** ఆ రోజుల్లోకి *******

అది ఒక స్టుడియో ఎపార్ట్‌మెంటు. లీనత బెడ్‌కమ్ సోఫా మీద కూర్చుని ఆలోచిస్తోంది. ఆర్కిటెక్ మేజర్‌లో డిగ్రీ తీసుకోగానే మంచి పెద్ద ఫర్మ్‌లో జాబు వచ్చింది. రెండేళ్ళు ఉద్యోగం చేసిం తర్వాత జాబ్ క్విట్ చేసింది. స్వంతంగా కన్‌సల్టెంటు గా పని చేసుకోవచ్చు ననుకుంది. కాని అనుకున్నంత ఈజీగా పని జరగడం లేదు. ప్రస్తుతం ఆదాయం లేదు. ఉన్నది ఎపార్ట్‌మెంటె అయినా అద్దె కట్టాలికదా! పెద్ద డ్రీమ్స్, సాఫిస్టికేటెడ్ అయిడియాస్ ఉన్నాయి. కాని డ్రీమ్ లోకంలోని తలుపులు తెరుచుకుని లోన అడుగు పెడితే కదా అయిడియాస్ అమలు జరిపేది. ఆర్కిటెక్ట్ కోర్సులో జాయిన్ అయిన నాడె తండ్రి సుదర్శన్ వద్దని చెప్పాడు. "నాజూకు అమ్మాయివి, ఈజీగా ఉండేది చూసుకో " అన్నాడు.

"ఈరోజుల్లో కూడ ఈజీ, హార్డ్ అంటూ చూస్తె ఎలా! నన్ను మీరు ఓవర్ ప్రొటెక్టివ్ చేస్తారు. నేను జీవితంలో నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నవి. నాకు ఆర్కిటెక్ట్ కోర్సు చాలా ఇష్టం." అంది.

బిజీగా ఉండే ఉద్యోగాలతో ఫేమిలీని చూసుకోవడానికి ఓపిక, టైమ్ ఉండవేమోనని పేరంట్స్ ఉద్దేశ్యం. కాని ఆమాట అని ఆడవాళ్ళ రైట్స్‌లోకి దిగడం అతనికి ఇష్టం లేదు. పెద్ద ఆరిందాలా మాట్లాడె కూతురిని దగ్గరగా తీసుకొని (అమెరికా జీవితంలో అన్ని అందుతాయి ఒక్క పిల్లలు తప్ప ) కర్కశంగా మాటాడ రాక " నీఇష్టం" అని మురిసిపోయాడు.

కాలేజీలో చేరిన రెండు సంవత్సరాలకె లీనత పేరంట్స్ కారు యాక్సిడెంటులో నలిగి పోయారు. హాస్పిటల్‌లో ఆఖరి క్షణాల్లో తండ్రి--" నీకేది ఇష్టమయినా సరె ఆలోచించి మంచిదని తోస్తే ఫలితం దక్కే వరకు సాధించు. సారీ బేబీ! నిన్నొంటరిని చేస్తున్నాము." అంటూ కళ్ళు మూసాడు. తల్లి మృతదేహాన్ని దర్శించి మాటలకోసం తల్లడిల్లింది. చలనంలేని శరీరాన్ని చూసి ద్రవించింది. బేలగా, ఒంటరిగా మిగిలి పోయింది. తండ్రి మాటలు శిలాక్షరాలై లీనత మనసులో నిలిచి పోయాయి. పట్టుదలగా చదువు పుర్తిచేసింది. పేరెంట్సు మెమోరీస్ గుండెలను పెకలించేవి. ఎంత

గారాబంగా పెంచారు! ఏదీలేదు, కాదు అనకుండా అన్నీ అమర్చే వారు. ఎంతో పొదుపు చేసినా కూతురు అడిగింది మాత్రం కాదనేవాళ్ళు కాదు. తానెంత అదృష్ట వంతురాలో పేరెంట్స్ పోయిన తర్వాత గాని లీనతకు తెలిసి రాలేదు.
ఆరోజు నిరంజన్ లీనత ఎపార్ట్మెంట్కి వచ్చాడు. అతన్ని చూసి ఆశ్చర్యపోయినా ఆహ్వానించింది. కాన్సాస్ సిటీలో పెరిగినా మేరీలాండు యూనివర్సిటిలో డిగ్రీ చేసేవాడు. సుజనాంటీ ఇంట్లో తరుచుగా కనిపించేవాడు. ఆర్కిటెక్ట్ఫర్మ్‌లో పని చేస్తున్నపుడు తన ఫ్రెండుకు ప్లాను కావాలని కొన్ని అయిడియాస్ చెప్పాడు. ప్లాను తీసికెళ్ళిన తర్వాత మళ్ళీ ఇదే చూడటం. రియల్ ఎస్టేటులో చాలా సంపాదించాడని వింది. కొద్ది కాలంలోనే పైకి వచ్చిన యంగ్ ఇండియన్ అని అంతా చెప్పుకోవడమే కాదు అతని ముందు తెగ పొగుడుతారు. అలా అందరు పొగిడినా అతడు ఏమాత్రము ఇబ్బందిగా ఫీలవడు. చాలా సంతోషంగా పొగడ్తలను స్వీకరిస్తాడు. అందరూ పొగిడితేనే తనకు చాలా ఇష్టం అన్నట్లుంటాడు. షోఆఫ్ అతని మిడిల్ నేమ్. టిప్ టాప్‌గా డ్రెస్ చేసుకుంటాడు. ఏగడప కాపాట పాడ్తాడని వినికిడి.(అలా పాడాలని చాలా మందికి ఉన్నా ఎలా పాడాలో, ఎక్కడ పాడాలో తెలీక -పాడే వాళ్ళ పీకల మీద కామెంట్సు చేస్తారు కొందరు.) డబ్బుకోసం ఎవరిని మోసం చెయడు. బ్రతుకు నేర్చిన మనిషి అని గౌరవిస్తుంది. తన దగ్గరకు వచ్చిన ఆ సక్సెస్‌ఫుల్ బిసినెస్ మాన్‌ను చూసి లీనత మనసులో ఆవగింజంత అసూయ రేగింది. తను వచ్చిన పని , ప్లాను నిదానంగా అంతా విడమరిచి లీనతకు చెప్పాడు.
బ్రహ్మాండమైన ప్లాన్‌విన్నాక "వెరీ ఏంబిషెసియస్ పర్సన్" అనుకుంది. ఆలోచిస్తూనే ఫ్రైజ్‌లోంచి అతనికి కోక్ కేన్ తెచ్చి ఇచ్చింది.
సుప్రియానా రోడ్డులో ఉన్న గుడికి ఎడమ పక్క నున్న కొన్ని వంద ఏళ్ళ పైబడిన చిన్న ఇళ్ళు తీసేసి అక్కడ రిటైర్డ్ హిందూస్ హోమ్ కట్టాలని--మరో పక్కనున్న స్ట్రిప్ ఆఫ్ షాపు్స తీసేసి నర్సింగ్ హోమ్ కట్టాలని, అక్కడే పెద్ద హెల్త్ క్లినిక్ ఒకటి ఉండాలని చెప్పాడు. గుడి వెనక ఉన్న వేర్ హౌస్ , ఆ పక్క అబాన్డన్డ్ ఇళ్ళు కొనేయ్యవచ్చు. పాత షాప్స్‌ను తీసెయ్యడం సాధ్యమయ్యే పనులేనా! అని లోలోనే అనుకుంది. లీనతని ఈ ప్లాను వేయమంటున్నాడు. ఊపిరి బిగబట్టి అంతా విని ఉక్కిరి, బిక్కిరైంది. మనసు ఎగిరి గంతులేస్తోంది. అన్ని భావాలను కనిపించకకుండా జాగ్రత్త పడింది. నిరంజన్ కోక్ కేన్‌ను ఓపెన్ చేసి ఒక సిప్ తీసుకుని పక్కనే పెడ్తూ--
"షాప్స్, ఆ ఇల్లు జూయిష్ ఓనర్‌ది. అతను అమ్మాలంటె మనము ప్లానంతా చూపించాలి. ఇవన్నీ గుడికి సంబంధించినవే అని చెప్పాలి. అప్పుడు ఈజీగా ఒప్పుకోవచ్చును. అతను అమ్మితే మిగతా వాళ్ళు ఈజీ. ముందుగా ఈ స్కెచెస్ అన్నీ వేస్తె మనం వెళ్ళి గుడి మేనేజర్‌కి చూపిద్దాం. నీ డ్రాయింగ్స్ మేనేజరుకు నచ్చి వాళ్ళ కమేటికి రెకమెండు చేస్తానంటె వాళ్ళతో పార్టనర్‌షిప్ చేస్తాను. బిల్డింగు పర్మిషన్ , లీగల్ పనులన్నీ నేనె చూసుకుంటాను. "కోక్ సిప్ తీసుకుని " లోను, కాంట్రాక్ట్స్ నేనే తెస్తాను. ఈపనులు అవుతూండగానే ఇన్వెస్టర్స్‌ని తీసుకొస్తాను. ఆ తర్వాత అంతా హాట్ కేక్‌లా అయిపోతుంది. లీనతా! ఏమంటావు?" లీనతను పరీక్షగా చూస్తూ అన్నాడు.
"నాకు సాలరీ ఎవరిస్తారు? ఎంతిస్తారు?" మనసులో బాదర్ చెసె క్వెశ్చన్‌ను అడిగెసింది.
"ఈ బ్రహ్మ రథం (స్కీమ్) కదిలి ముందుకు వెళితె దీనికి నువ్వు ఆర్కిటెక్ట్‌వే గాక నా ముందు ప్రాజెక్ట్‌లలో కూడ నిన్ను తీసుకుంటాను. ఇది మొదలు పెట్టిన దగ్గరే ఆగి పోతె నీకు, నాకు సాలరీ ఉండదు."
ఆంత పైకెత్తి కింద పడేసినట్లు ఫీలయింది లీనత. మరుక్షణమే తట్టింది- ప్రస్తుతం నిరుద్యోగి- ఇలాగే సాగితే హోమ్‌లెస్ కూడా అవొచ్చును. వచ్చిన ఆ ఒక్క అవకాశాన్ని వదులు కొని చేసేదేమీ లేదు. అందుకే ఆ డిజైన్సు వేయడానికి ఒప్పుకుంది.
"శుభంగా మొదలు పెట్టె సూచనగా ఈరోజు డిన్నరుకి వస్తావా?" నిలబడి చేతులు రెండు పాంటు జేబుల్లో పెట్టుకున్నాడు. కలిసి ప్రాజెక్టు చెయాలనుకున్నందుకు వెళ్తె బావుంటుందేమోనని ఆలోచించినా
"సారీ - వీలు కాదు. నాకు వేరె డిన్నర్ ప్లానుంది." అంది.
రఘు ,తను డిన్నరు కెళ్దామని అనుకున్నారు. రఘు, లీనత క్లాసు మేట్స్. స్కూలు అవగానే లీనత మేరీలాండు యూనివర్సిటీ కెళ్ళింది. రఘు ఇంజనీరింగు చేయడానికని యమ్. ఐ. టీ. కెళ్ళాడు. ఇప్పుడు మేరీలాండులోనె జాబు చెస్తున్నాడు. హాండ్సమ్‌గా ఉంటాడు. చార్మింగుగా మాట్లాడతాడు. అన్నింటికంటె ముఖ్యంగా లీనతను పిచ్చిగా ఇష్టపడతాడు. అంతగా ఇష్టపడే ఫ్రెండు ఉండటం లీనతకు ఆత్మ బంధువుల కొరత లేకుండా పోయింది.
ఓ మూడు వారాల తర్వాత , రాత్రింబవళ్ళు పని చేసి , పూర్తిచేసిన ఫైనల్ డ్రాయింగ్సు అన్నీ కార్పెట్‌మీద పరిచి పరీక్షగా చూసుకుని తృప్తి పడింది. నిరంజన్ ఊళ్ళోలేడు. ఓషన్‌సిటీలొ కాన్ఫరెన్సుకెళ్ళాడు. రేపె వస్తున్నాడు, కాని మేనేజరుకు అసలు వీలు కాదన్నాడు. ఒక వారం వరకు ఆగాలి. ఫైనల్ కరెక్షను కాగానె అవన్నీ చూపించాలని ఎంతో ఉత్సాహంగా ఉంది. వెంటనే గుడి మేనేజరును కాల్ చేసి అన్నీ వివరంగా చెప్పింది. చూడాలని ఉంది కాబట్టి వీలైతే వెంటనే రమ్మని, ఇప్పుడు తనకు ఒక గంట టైముందని అన్నారు. ధైర్యం చేసి లీనత ఎపాయింట్‌మెంటు తీసుకుంది. పేపర్సు అన్నీ పోర్టుఫోలియోలో సర్దుకుని వెంటనే బయల్దేరింది. ఒక వాలంటీరు వచ్చి
"హేవె సీట్, మేనేజర్ విల్ బి హియర్ ఎనీ మినిట్." అంది.

నర్వస్‌గా ఉన్నా సర్దుకుని కూర్చుంది. అంతకు ముందు రోజె వెళ్ళి గుడి దగ్గర ఉన్న ఇళ్ళు , ప్లేసెస్ అన్నీ చూసింది. లాండుకు తప్ప దేనికి విలువ ఉన్నట్లు అనిపించలేదు. కాబట్టి వాటిని తీసెయ్యడం ఏమంత కష్టమైన పని కాదు. పోర్టుఫోలియోను తాకి తృప్తి పడింది. పరిసరాలను గమనించి ఆ గుడికి అనువుగా ఉండేట్లు వేసింది. అప్పుడే రూములోకి వచ్చినతను నమస్కరించి

"ఐథింక్ యూఆర్ మిస్ లతికా." అంటూ అతను డెస్క్‌వైపు నడచాడు.

"యస్, ఐయామ్. నమస్తే" అంది.

గెస్ చేసిన దానికంటె చిన్నవాడు. సన్నగా, పొడుగ్గా, తెల్లగా ఉన్నాడు. ప్లెజంటు ఫేస్, నల్లగా వత్తుగా ఉన్న జుట్టును నీటుగా బ్రష్ చేసుకున్నాడు. ఆయన గదిలోకి రాగానే గంధం వాసన వచ్చింది. కాస్త దూరంలో ఉన్న టేబుల్ వెనక చెయిర్‌లో కూర్చుని చేతులు చూసుకుంటూ

"రామనాథం పంతులు గారు గంధం పొడి కలపమంటె కలిపిచ్చాను. ఏ పెర్ఫ్యూమ్ అయినా గంధం ముందు దిగ దుడుపేగదా!" స్వగతంలా పైకి అనుకుంటూ చేతులు వాసన చూసుకున్నారు. ఏం చెప్తారు చెప్పండి అన్నట్లు చుసి, నా పోర్టుఫోలియో చూసారు.

"మీరేమి అనుకోక పోతె -- ఈరోజు ఇక్కడ నా పని అయిపోయింది. పక్కనే ఉన్న ఇంటికెళ్ళి అవన్నీ చూద్దాం. వాలంటీర్స్ క్లీన్ చేయడానికి వస్తారు."

"సరేనండి." అంటూ లేచింది.

అనగానే డ్రాయరుకు తాళం వేసి నడిచారు. లీనత అతని వెనకే నడిచింది. ఆ పక్కనే ఉన్న చిన్న ఇంటికి వెళ్ళాక , ముందు గదిలో చెయిర్ చూపించారు. ఇల్లు పాతదని ఆ గోడలే చెప్తున్నాయి. ఆ పక్కనే షెల్ఫ్ నిండా బుక్స్ ఉన్నాయి. దాని ముందు కూర్చుండటం మూలాన ఆ బుక్స్‌ను చూడాలని ఉన్నా చూళ్ళేక పోయింది. బుక్స్ చుస్తె కాస్తైనా అతని గురించి అంచనా వేయొచ్చనుకుంది. అస్తవ్యస్తంగా ఉన్న ఆ గది అతను ఒంటరిగాడని చెప్తోంది. సున్నిత స్వభావుడు, జ్ఞాని అనిపించింది.

చల్లకొచ్చి ముంత దాచడ మెందుకని - వెంటనే పేపర్సు అన్ని తీసి అతని ముందు పరిచింది. అతను ఆసక్తిగా వాటి వేపు చూసాడు. లీనత ఒక్కొక్కటె చెపుతోంటె శ్రద్ధగా వింటూ వాటిని స్టడీ చేసారు. అతని ఇంటరెస్టు చూసి లీనత ఆపకుండా చెపుతోంది.

"ఈ పక్క రిటైర్డ్ కమ్యూనిటీ, టూ ఫ్లోర్సుఉంటుంది. పైన కొంచం ఏక్టివ్‌గా ఉండేవాళ్ళు ఉంటారు. ఫస్ట్‌ఫ్లోరులో ఒక జిమ్, తెరపీ రూముకి హాలు ఉంటుంది. ఈ ప్లాను వల్ల మొదట్లో గుడికి పెద్దగా లాభం కనిపించక పోయినా ఒకసారి లాభాలు రావడం మొదలు పెడితే ఇక ఆగవు. ముఖ్యంగా మన కమ్యూనిటీకి చాలా మేలు జరుగుతుంది." వింటున్నాడా ! లేదా! అని ఒకసారి పరికించి మళ్ళీ చెప్పటం మొదలు పెట్టింది. "పెద్దవాళ్ళయ్యాక దేవుని యందు మనసుంచి సశేష జీవితం గడపాలని కోరుకుంటారు మనవాళ్ళు. కొంత మంది డ్రైవ్ చేసె స్థితిలో ఉండక పోవచ్చును. రాను రాను అందరూ ఆ స్థితిలోకె వచ్చె అవకాశం ఉంటుంది. అందరూ ఉద్యోగాలు చేసె ఈరోజుల్లో పేరంట్సుకి ఎన్నో చేయాలని ఉన్నా పరిస్థితులు కలిసి రాక పోవచ్చును. లోకల్ నర్సింగ్ హోమ్స్ ఉన్నా అక్కడ మన ఫుడ్, మన పూజలు వేరు. తోటి వారితో కాలక్షేపమనేది సున్నా. దైవ దర్శనం కోసం ఎదురు చూడ నవసరం లేదు." రెండు బిల్డింగులను వాటి మధ్య నున్న పాసేజి చూపిస్తూ, "ఈ రెండు బిల్డింగుల మధ్య ఎన్‌క్లోజ్‌డ్ దారి ఉంటుంది. ఆ పక్కది నర్సింగు హోమ్ , ఫిజికల్‌గా వాళ్ళకి హెల్ప్ అవసరం ఉంటుంది కాబట్టి వాళ్ళున్న బిల్డింగు లోనే క్లినిక్ ఉండే విధంగా ప్లాను ఉంది. రిటైర్డ్ అయినా చాలా మంది వాలంటీర్లుగా హెల్ప్ చేయించే ఏర్పాటు ఉంటె బావుంటుంది. ఒకరి ఫీలింగ్సు మరొకరు అర్థం చేసుకోగలరు. వింటర్‌లో కూడ వాళ్ళ వాలంటీరు పని ఆగదు. క్లినిక్‌కి వెళ్ళాలన్నా వాళ్ళు ఎవరి రైడ్ కోసం ఎదురు చూడ నవసరం లేదు. ఆ వయస్సులో వాళ్ళకి గుడి, హెల్త్‌కేర్, సోషల్ కంపెనీ ఉంటె అంతకంటె ఏంకావాలి! అక్కడ ఎంటర్‌టెయిన్‌మెంట్ హాలొకటి/ మూవీ హాల్ ఒకటి కట్టాలి. గుడి కుడివైపు ఉన్న పాత ఇల్లు తీసేసి ఆ ప్లేస్ అంతా యూజ్ చేసుకుని మూడు టౌన్ హౌస్‌లు కట్టొచ్చు. పూజారికొకటి, మేనేజరుకొకటి, దూరం నుండి వచ్చే స్వాములకొరకొకటి ఉంటుంది. వాటి వెనకాల రెండంతస్థుల పార్కింగ్ గరాజ్ కట్టొచ్చు. అందరికి సదపాయంగా ఉంటుంది. ఆ పక్క పార్కు ఉంటుంది. చిన్న పిల్లల రెక్ రూమ్ కూడా ఉంది." అన్నీ చెప్పడం ముగించి ఊపిరి బిగబట్టి అతన్ని చూసి, అతనిలో రెట్టింపయిన ఆసక్తి చూసి సంభ్రమాశ్చర్యాలలో తలమునక లయ్యింది.

"బ్రహ్మాండంగా ఉంది ప్లాను. ఈ మధ్య చాలా మంది పేరంట్స్ ఈ దేశం వచ్చి తమ పిల్లలున్న దగ్గరే శేష జీవితం గడపాలని ఇక్కడే సెటిల్ అవుతున్నారు. లీనత గారు, మీరు ఇంత చిన్న వయస్సులో ఇవన్నీ ఎంత చక్కగా ఆలోచించారు. ప్రతి చిన్న అవసరాన్ని గుర్తు పెట్టు కున్నారు. పేరంట్సును తమ దగ్గరె ఉంచు కోవాలని ఎంతో కోరికగా ఉన్నా వారి పరిస్థితులు, వీరి ఆరోగ్యము పడనీయదు. ఎలా? ఏమీ చేయాలి ? అని దిగులు పడేవాళ్ళు ఉన్నారు. వాళ్ళ మనసుకి ఇది ఉపశాంతి నిస్తుంది. ఇక ముందు ముందు రిటైర్డ్ జనాభా

పెరిగే అవకాశం ఎక్కువ ఉంది. ఈ ప్రాజెక్టు ఖర్చులు భరించాల్సి వస్తే గుడి దెబ్బ తింటుంది, కాని దాని ఖర్చులు దానికి సరిపోతె ఏ పదో పరకో గుడి అఫర్డ్ చేయ గలదు. యూత్ వాలంటీర్స్ కూడ ఇన్‌వాల్వు కావచ్చును. "లీనతను చుస్తూ," ఇలా మంచి ఐడియాస్ ఉన్న వాళ్ళు ముందుకు వచ్చి సహకరిస్తే ఒక్క గుడే కాదు సంఘం కూడ ఎంతో బాగు పడ్తుంది. మీ ప్లాన్సు పర్‌ఫెక్ట్‌గా ఉన్నవి. నేను మా కమిటీ వాళ్ళతో మాట్లాడి మీకు ఫోను చేస్తాను. నెక్ట్స మీటింగులో మీరు వచ్చి ప్రెజంట్ చేయండి. అప్పుడు అన్నీ మాట్లాడు కోవచ్చును." అన్నారు.

"మీకు నచ్చింది అని విని నాకు చాలా సంతోషంగా ఉందండి." నవ్వుతో అతనికి నమస్కరించి వెళ్ళి పోయింది. నిరంజన్ రాగానే ఈ న్యూస్ చెప్పాలి. అసలు ప్లాను గురించి నిరంజన్‌కి ఐడియాలేదు.

మరునాడే నిరంజన్ రాగానే ఫోను చేసి "పీకింగ్ కింగ్ "లో ఉన్నరు మీటింగుకి రమ్మన్నాడు. లీనత ముందుగా వెళ్ళింది. ఒక బూత్‌సీట్స్ రిజర్వు చేసినట్లున్నాడు, పేరు చెప్పగానే వెయిటరు తీసికెళ్ళి కూచోబెట్టింది. నిరంజన్ రానె వచ్చాడు-ఏజ్ యూజువల్ టిప్‌టాప్‌గా ఉన్నాడు. రాగానే టకటకా జరిగిందంతా చెప్పేసింది.

-తాను లేకుండా ఒక్కతే వెళ్ళిందా! నేనొచ్చె వరకు ఆగలేకపోయిందా!! అని మనసులోనె అనుకున్నాడు నిరంజన్.

"మేనేజరుకి ప్లాను చాలా నచ్చింది. వాళ్ళ కమిటీతో మాట్లాడి ఫోను చెస్తానన్నారు. అప్పుడు మనమిద్దరం వెళ్ళి అన్నీ ఎక్స్ ప్లెయిన్ చేయాలి."

"కంగ్రాట్స్ ! మానేజరుకి నచ్చిందీ అంటె మన రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే. మేనేజరు ఎలాంటి మనిషి? మనకి ఫర్‌దర్ ఎంత హెల్ప్ చేస్తాడూ! అని.."

"సంఘాభి వృద్ధి కోరే మంచి వారు. ముఖ్యంగా మాట ఇచ్చి తప్పేవారు కాదని పించింది. ఎగ్రానమీలో పి.హెచ్.డి. చేసినా అన్నీ వదిలేసి సాధువులా ఉన్నారు. చూస్తె నువ్వు కూడా లైక్ చేస్తావు."

"గుడి కమిటీ వాళ్ళ గురించి ఆలోచించాలి. నీబాయ్ ఫ్రెండు ఎవరతను........( గుర్తు చేసుకున్నట్లుగా కాసేపు ఆగి)..ఆ. రఘు కదూ! .. అతని ఫాదర్ ఈ గుడి ఫౌండర్స్‌లలో ఒకరనుకుంటాను- అతనితో ఇన్‌ఫ్లూఎన్సు చేయించు." నిర్మొహమాటంగా అంటున్న నిరంజన్‌ను ఒకసారి అన్ హేప్పీగా చూసింది .

"ఆ విషయం తర్వాత చూద్దాంలే. వాళ్ళు ఈ ప్లాను కాదంటారా? వాళ్ళకు ఏ కష్టం లేకుండా గుడి చుట్టూ మన కమ్యూనిటీని నిర్మిస్తున్నాము. సొసైటీలొ అందరికి చాలా హెల్ప్‌ఫుల్‌గా ఉండే ప్రాజెక్టు ఇది. నువ్వసలు ఫైనల్ డ్రాఫ్ట్ చూడనేలేదు." శక్తిని పుంజుకుంటూ అన్నది.

"నాకా ప్లానుతో పనిలేదు. వాళ్ళకు నచ్చాలి. అది నీవంతు. నాకు కావాల్సింది ఇన్వెస్ట్ మెంటు అండ్ ప్రాఫిట్ మాత్రమే. టెంపుల్ అండ్ ఇన్‌వెస్టర్స్ డబ్బు పెట్టాలి, లీగల్‌పెపర్స్ అండ్ వర్కంతా నేను చూసుకుంటాను. నాకు సాలరి ప్లస్ పార్టనర్‌షిప్ కావాలి. నీ సాలరి కూడ వాళ్ళె ఇవ్వాలి." నిస్సంకోచంగా మాట్లాడే అతని తీరుకి స్టన్ అయింది. లీనతకి కడుపులో తిప్పుతున్నట్లు అయింది. అలక్ నిరంజన్ అంటారు కొందరు-కాని గ్రీడీ నిరంజన్ అనాలనిపించింది. హీఈజ్ వెరీ ప్రాక్టికల్ పర్సన్ అనుకుంది. ఈ ప్రాజెక్టు చాలా నచ్చింది లీనతకి, పైగా వేరే జాబు లేదు, కనీసం ఇది వర్కవుట్ అవుతే అని ఎంతో అనుకుంది.

ఆ ఈవినింగ్ రఘుకి ఫోను చెసింది. మరునాడు రఘు తో పార్కులో వాకింగు కెళ్ళింది. లీనత తన ప్లాను అంతా చెప్పింది. రఘు సంభ్రమంగా

"పెద్ద ప్రాజెక్టు చేపట్టావన్న మాట. నిరంజనుతో కేర్‌ఫుల్‌గా ఉండు. పెద్ద చాప చిన్న చాపను తిని పెరుగుతుంది అనేది అతని విషయంలో హండ్రెడ్ పర్సెంటు నిజం. ఆయన నిజంగా దానకర్ణుడు అనుకునేవు- నో.నో.. వాళ్ళది వీళ్ళకి -వీళ్ళది వాళ్ళకి ఇచ్చే ముందు తన చేయి, నోరు తాకిస్తాడు అంతే. చాలా మంది చేసె పనే అది. అందుకే కొందరికి ఎన్ని దానాలు చెసినా వారి పేరు వినిపించదు కాని వారి పక్కనుండే ఏ కీర్తి రాబందుల పేర్లో వినిపిస్తాయి. ఎనీవే---డాడీతో చెప్పించినా---ఆ పక్క లాండు అండ్ ఆ వేర్ హౌస్ ఎవరిదో తలుసా! అవి మేయరు ప్రాపర్టి. ఆ జూయిష్ గై ఎవరో తెలుసా? మేయరుకి ఫ్రెండు. అవి కొనడం మీతో అయే పనేనా!"

"ఆ సంగతి నాకు తెలీదు. నిరంజను అన్నీ తాను చూసుకుంటానంటున్నాడు."

"డాడీతో చెప్పమంటావు?" అనుమానంగా అడిగాడు.

రెండు రోజుల తర్వాత మేనెజరు ఫోను చేసి కమిటీ మెంబర్సు మీటింగుకి రమ్మని చెప్పారు. నిరంజను ఈ సారి కూడ ఏదో మీటింగు కెళ్ళాలి కుదరదన్నాడు. లీనత ధైర్యం చేసి తానే బయల్దేరింది. వాళ్ళల్లో అమెరికా అండ్ ఇండియా మర్యాదలు కలిసి పోయి అతిగా

అనిపించింది. మేనేజరు పక్కనే కూర్చున్నారు కాబట్టి కాస్త ధైర్యంగా ఉంది లీనతకి. నిరంజను కూడ ఉంటే బావుండునని అనిపించింది. ఫోర్టీన్ మెంబర్సు ఉన్నారు. లీనతకు తన డ్రెస్ గుర్తు కొచ్చి అన్‌కమ్‌ఫర్టబుల్‌గా ఫీలయింది. టెంపుల్ కదా ఈ డ్రెస్ వెసుకోవడం ఎప్రాప్రియేటు కాదేమోనని నర్వస్‌గా ఫీలయింది. అంతలో మేనేజరు లీనతను అందరికి పరిచయం చేసి , ప్రాజెక్టు గురించి క్లుప్తంగా చెప్పారు. మేనేజరు సహృదయుడు. అతను ప్రశాంతంగా చెప్తూంటె ఆ ప్రాజెక్టుకే విలువ పెరిగినట్టుగా అనిపించింది. అన్నీ మరిచి పోయి ఉత్సాహంగా ప్లాన్ని అన్నీ వివరంగా చెప్పింది. అందరూ తలలూపి , ఒకరినొకరు చూసుకుని , జతలుజతలుగా రూము బయటకెళ్ళి వచ్చారు. అంతసేపు మేనేజరు లీనతను బుక్స్, కల్చరు, లైఫ్, గురించి మాట్లాడుస్తూనే ఉన్నారు. చివరికి అందరూ రూములోకి వచ్చాక ప్రెసిడెంటు-

"ప్రాజెక్టు బావుంది. మాకొంచెం టైము కావాలి. ఆలోచించుకుని వన్ వీక్‌లో ఏ సంగతి చెబుతాము." అన్నారు.

ఒక వారం తర్వాత మేనేజరు ఫోను చేసి "మీ పేపర్సు అన్నీ తీసికెళ్ళండి. కమిటీ డినై చేసింది. సారీ ఎబౌటిట్" అన్నాడు. వెంటనే వెళ్ళి పోర్టుఫోలియో తీసుకుని ," మీకి ఐడియాస్, ప్లాను అంతా నచ్చిందన్నారు. మీరు ఇంకొంచెం ప్రెషర్ పెట్టారేమో ననుకున్నాను. మీరు స్ట్రాంగ్ సపోర్టరు నన్నారు." హెల్ప్‌లెస్ గా అంది.

"వాళ్ళు కాదు అంటే చెసేదేమి ఉండదు. ప్లాను నచ్చినా రడీగా లేమంటున్నారు. అయినా ట్రై చేసాను. సారీ."

"సంఘంలో జరిగే మంచిని ఎంతో సపోర్టు చేస్తూ ఆవేశంగా మాట్లాడారు. ఈ మంచి పనిని కాదన్నందుకు కోపంగా లేదా!"

భుజాలు ఇబ్బందిగా కదిపి, "కొన్ని అంతే, నేను వివరంగా చెప్పలేను." అన్నాడు.

రఘు రైడ్ ఇచ్చాడు. వీకెండు కదా, వెంట వస్తానని వచ్చాడు. డీల్ పోయినందుకు లీనత మూడంతా మాడిపోయింది.

"డిన్నరు కెళ్దామా? "

"నాకు మూడు బాగా లేదు. ఇంటికెళ్తాను." అంది. ఇంటికి కాస్త దూరంలో కారు ఆపి,

"చాలా రోజులుగా నీతో ఒక విషయం అడగాలను కుంటున్నాను. కాని ఇప్పుడు కాదులే--"

"డిన్నరు కెళ్ళి నవ్వుతూ కూర్చునే మూడు లెదు కాని నువ్వు చెప్పేది వింటానులె . చెప్పు."

"ఐలవ్‌యూ లీనతా. నీ కిష్ట మయితే మనిద్దరం పెళ్ళి చెసుకుందా. రెంటు పే చెయ్యాలి , జాబు లేదు-అనే బాధలు నీకుండవు. మనిద్దరం కలిసి బిజినెస్ పెట్టుకుందాం లేదా ఏదైనా జాబు చూసుకుందువు," అన్నాడు రఘు ప్రేమగా. తానంటె ఇష్టమే అయినా ఇలా ప్రపోజ్ చేస్తాడని అనుకోలేదు. అందుకే ఆశ్చర్య పోయింది. ఇల్లు చేరుకున్నారు.

"నేను లోపలికి రానా?"

"వద్దు" అంది.

"నేనడిగిన దానికేమంటావు?"

తెగని ఆలోచనలతో లీనత మనసు బరువుగా ఉంది. ఒక్క క్షణం ఆగి,

"రఘూ! నీవు చాలా మంచి వాడివి. నువ్వంటె నాకు చాలా ఇష్టం కాని పెళ్ళి చేసుకోవడం వేరు, మంచి స్నేహితుడిగా ఇష్ట పడటం వేరు. నిన్ను సిన్సియర్‌గా లవ్ చేసె గర్ల్‌నే చేసుకుంటె నువ్వు సుఖపడ్తావు. నిన్ను హర్ట్ చేయాలని నాకెప్పుడూ లేదు. సారీ."

"నీమనసు బాగాలేకపోతె ఇంకోసారి మాట్లాడుకోవచ్చునులే. నువ్వు ఇబ్బంది పడ్తూంటె చూడలేక పోతున్నాను. ప్రశాంతంగా ఉన్నపుడు ఆలోచించు కోవచ్చునులే."

" ఆ విషయంలో నా మనసు గురించి నాకు బాగా తెలుసు. ఆలోచించాల్సింది ఏమీ లేదు. మనం కలిసి తిరగడం మానెస్తె మంచిది. డిఫ్ఫరెంటు ఫీలింగ్సుతో ఉంటె మిస్ అండర్‌స్టాండింగ్సు వచ్చే అవకాశాలు ఎక్కువుంటాయి."

ఎరుపెక్కిన అతని మొహం చూసి క్షణం భయపడింది. ఒక్కక్షణంలో ఎంత మార్పు. కలిసి తరిగి ఇంకా హర్టు చేసుకునే కంటె గడ్‌బై చెప్పడం ఇద్దరికి మంచిదేమో. రఘు కారు లోంచి దిగి వచ్చి షేక్‌హాండ్ ఇచ్చాడు. చేయిని వదలకనే వదిలి లీనత కళ్ళల్లోకి చూసి "గుడ్‌బై లీనతా!" అంటూ వెళ్ళి పోయాడు. లీనత చాలా నీరసంగా ఎపార్టు మెంటు వేపు నడిచింది. జాలితో పెళ్ళి !! నో..నో.. లాంజ్‌లో మెయిల్ పికప్ చేసుకుని ఎపార్టు మెంటువేపు నడిచింది. రఘు చాలా మంచివాడు.-రఘును చాలా హర్టు చెసాను. పెళ్ళిచెసుకి ఇద్దరం హర్టు అవుతాం. అనుకుంది. కీస్ తీసి డోరు ఓపెన్ చేయబోయింది. కీస్ కిందబడ్డాయి. నీరసంగా వాటిని అందుకోబోయింది. అంతలో వెనక నుండి లీనత కంటె ముందుగా కీస్ అందుకుని తలుపు తీస్తూ నిరంజన్... ఆశ్చర్యపోయింది.

"హాయ్ లీనతా!" కీస్ లీనత కిస్తూ అన్నాడు నిరంజన్.

"హాయ్ నిరంజన్, ఎప్పుడొచ్చావు?" అతని చేతిలోని షాంపెయిన్ బాటిల్ చూస్తూ అంది.
"వాళ్ళు డినై చెసారు" చాలా చిన్నగా చెప్పింది. ఎన్నో ఆశలు తెచ్చిన ప్రాజెక్టు-ప్చ్- ఎన్ని నిరాశలను నింపింది!
"నాటైము ఎంత వేస్ట్ చెసాను దాని కోసం." పరధ్యానంగా అన్నాడు.
"నేను ఎంత వర్క్ చేసాను!! నా టైము గురించి ఏమంటావు?" పనే కాదు, మనసు నిండిన ఆశల గురించి ఎవరికి చెప్పాలి.
"ఐనో.. బట్ ఏంచేస్తాం! సెలబ్రేట్ చేసుకుందామని.. ఇదిగో...." షాంపెయిన్ బాటిల్ చూపిస్తూ అన్నాడు. లీనత లోపలికి అడుగేసింది.
"ఫెల్యూరును మరిచి పోవడానికిది ఉంది. ఇద్దరమూ షేర్ చేసుకుందాము. మరో ప్రపంచంలో మునిగిపోదాం." హుషారుగా అన్నాడు.
కాసేపు మాట్లాడె వాళ్ళు ఉండాలని అనిపించింది లీనతకు. నిరంజన్ తీరు చూస్తూంటె అయోమయంగా ఉంది. నెమ్మదిగా ఉంటె తెలివి తక్కువ అనుకొని చనువు చూపించడం అతని నైజం. ఈక్షణంలో అతని తీరును భరించే మూడు లేదు.
"థాంక్స్- ఈ రోజు నాకు వంటరిగా ఉండాలని ఉంది." అని జవాబిచ్చింది. ఆమె వెనక లోనికి అడుగు వేస్తూ
"కమాన్.. రిలాక్సవు. నీకీ అవకాశం ఇచ్చినందుకేనా ఈ ఈవినింగ్ నాతో స్పెండు చెయ్యి."
దభీమని తలుపు వేయబోయింది. చిరాకుగా ఉంది లీనతకు. వెంటనే చేయితో బలంగా తలుపును తోసాడు.
"నాకు అవకాశం ఇచ్చావా నువ్వు! ?" కోపం బుసలు కొట్టింది లీనతలో. ఈ మనిషి హాయిగా తిరుగుతూంటె మూడు వారాలుగా తానెంత కష్టపడింది. -ఛీ! ఈ మనిషితో మాట్లాడి లాభం లేదు.-అనుకుని
"బై నిరంజన్--" అంటున్న లీనత మాటలు వినకుండా తలుపు తొసి పట్టుకుని, "నా మాట విను." అన్నాడు. ఒక్క క్షణం నిర్ఘాంత పోయినా వెంటనే, "గెటవుట్ ఆఫ్ మై ప్రాపర్టీ ఆర్ ఐ విల్ స్క్రీమ్" గొంతు చించుకుంది. వెను దిరిగి కోపంగా గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు. ఇప్పుడే తెలిసింది- ముల్లును ఎదిరించే పూలుంటాయని-(సినారె)
తలుపు లాక్ చెసుకుని స్థాణువులా నిల్చుంది. లీనత మనసు పరిపరి విధాలా ఆలోచిస్తోంది.--ఈరోజిలా జరిగిందేమిటి! భవిష్యత్తులో ఏమి ఎదురు చేస్తోంది తనకోసం!! తనకు భవిష్యత్తు ఉందా!!! -తనంటే ఇష్టపడె ధనం, రూపం, గుణం ఉన్న ఇద్దరిని తోసేసిందీనాడు. ఇది అన్నాచురల్-తనలో ఏదైనా అబ్‌నార్మాలిటీ ఉందా! తనకేం కావాలి ఎవరు కావాలి? -అని అలోచించింది. తండ్రి చెప్పిన మాటలు జేగంటలుగా వినపడ్తునాయి.-తనకు కావాల్సింది ప్రశాంతమైన చాలా మామూలు జీవితం, తన పేరంట్స్‌లా తనను అన్ని సమయాలలోను ప్రేమించే హృదయం ఉన్న మనిషి, ఆడంబరాలలో ఆత్మీయతనే మరిచిపోయే వారుకాదు. ఒకరి అంతస్థులను కొలిచి అసంతృప్తి పడే వారు కాకూడదు. అలా ఎవరుంటారు!
మనసులో తళుక్కున మెరుపు లా మెరిసిన రూపు. "తనకు తెలీనిది తన మనసులో ఉందా!" ప్రాజెక్టు తీసికెళ్ళిన మొదటి రోజునుండి అతని నిదానము, సాధుస్వభావము లీనత మనసులో తిష్టవేసుకున్నాయి. ఇది రిడిక్యులస్ అనుకుంది. అతను మహానుభావుడు, పరమార్థంలో అర్థం వెదక వద్దంటారు. అయినా పరమార్థంలో నా జీవితార్థం ఉందేమో. పెళ్ళి గురించి టాపిక్ వచ్చినపుడు అతను," ఆ సమయము, సరియైన మనిషి కలిసి వస్తే కళ్యాణం కదం తొక్కుతూ వస్తుంది." అన్నారు. లీనత చాలా సేపు అలా ఆలోచిస్తూ కూర్చుంది.-అతనిలో తనకు కావాల్సినవన్నీ ఉన్నవి. ముఖ్యంగా అతన్ని లవ్ చేస్తోంది. చదువు, జ్ఞానము, సహృదయము, అవకాశం ఉండీ మామూలు జీవితం కావాలని కోరుకునే సాధువు. ఈకొన్ని వారాల్లోనే గంటలు గంటలుగా ఎన్నో సబ్జక్టులు గురించి చర్చించు కున్నారు. అతనితో మాట్లాడుతూ గడిపిన గంటలు లీనతకెంతో ప్రశాంతంగా ఉండేది. చిరాకు, పరాకు లేక చిరునవ్వుతో ప్రతి టాపిక్‌ను పండులా వొలిచి పళ్ళెంలో పెట్టగలరు. హీఈజ్ కూల్ అనుకుంది. పేరంట్స్ పోయిన తర్వాత ఆ ప్రశాంతత అతని దగ్గరే అనిపించింది. అతని దగ్గరకెళ్ళి నా ఫీలింగ్సు చెప్పాలి. ఫూలిష్‌గా ఉంటుందేమో! రేపు వెళ్ళి మాట్లాడొచ్చు, కాని రేపు చాలా దూరంలో ఉన్నదనిపించింది. అతని గురించి ఆలోచించాక లీనత మనసు నిలవడంలేదు. వెళ్ళాలని నిశ్చయించు కున్నాక లీనతలో అంతర్మథనం ఆగిపోయింది. ఓహ్! గాడ్ హెల్ప్ మి!! అనుకుని వెంటనే హేండ్‌బేగ్ తీసుకుని మేనేజరు ఇంటివేపు బయల్దేరింది. బస్‌లో పదిహేను నిమిషాలకంటె ఎక్కువ కాలేదు. టెంపుల్ దగ్గర దిగి అలా కాసేపు నుంచుని సాలోచనగా తెల్లటి బిల్డింగ్ వెనక ఆకాశంపై సూర్యాస్తమయం పులిమిన రంగుల తేజస్సు, ఆ మనోహర దృశ్యాన్ని క్షణాలు, నిమిషాలు చూసింది. మెల్లగా పక్కనే ఉన్న చిన్న ఇంటివేపు నడిచింది. ఏమని చెప్తుంది. "ఈరోజె నాకు తెలిసిన విషయం, నాకు ఈ ప్రపంచంలో అందరికంటె ఆనందాన్నిచ్చేది మీరొక్కరేనని- నా జీవితం మీతో గడపాలని ఉంది. "క్రేజీగా అనిపిస్తుందేమో! తలుపు వైపు నడిచింది. ఇప్పటి చర్య ఎటు దారితీస్తుందో -జీవితంలో ఇది పెద్ద పశ్చాత్తాపపు పుటగా మిగిల్తుందో! హెజిటేషన్‌ను తరిమేసి డోర్ బెల్ నొక్కింది. మేనేజరు తలుపు తీసారు. లీనతను చూడగానే ఆశ్చర్యమే గాక అదోరకమైన భావం కొట్టొచ్చి నట్టు కనిపించింది మొహంలో. మైండ్‌కి ఫేస్ ఇండెక్స్ అంటారు నిజమే.

"మిమ్మల్ని చూడాలని, మాట్లాడాలని వచ్చాను." కొంచెం తడబడింది.
"కమిన్...కమ్" అంటూ తలుపులు వేసి లోపలికి తీసికెళ్ళారు. తాను చెప్పబోయేది తలుచుకుని సన్నగా ప్రకంపించింది. ఆగదిలో అడుగు పెట్టగానె దివ్య హార్మ్యంలో అడుగు పెడ్తున్నట్లు ఫీలయింది. గంభీరంగా నిల్చిన బుక్‌షెల్ఫ్, ప్రతి మనసుని ఛాలెంజ్ చేస్తూ దాని నిండా బుక్స్ కనిపించాయి. తన మనసులోది చెప్పాలనే ఆలోచన ఆమెను ఉద్విగ్న పరిచింది. అతని చూపిన చయిర్‌లో కూర్చుంటూ ఆత్రుతగా అనేసింది.
"అసలు సంగతి ..అ.ఐలవ్‌యూ" లీనత మనసు తేలికైంది. ఉత్కంఠతో లీనత వైపే చూస్తున్న అతను అందంగా నవ్వి.. కొన్ని క్షణాలు ఆగి
"ఓహ్ థాంక్ గాడ్, నేనింకా ఏమిటో అని.." తడబడటం అతని వంతైంది.
– మూగ వోయిన నా గళమ్మున గూడ
నిదుర వోయిన సెలయేటి రొదలు కలవు.–
కృష్ణశాస్త్రి గారు అతని మనసులోనిది ఏనాడో ఎలా పలికారు !!
"లీనతా! నేను చూజ్ చేసుకున్న జీవితం చాలా సింపుల్‌ది. నాకిదే ఆనందం."
"నాకు తెలుసు. నాక్కావలిసింది కూడ అదే."
"బాగా ఆలోచించుకో, ఈరోజుల్లో....ఈ సంఘంలోని జీవితం వేరు, నా జీవితం వేరు. గుడికి వెళ్ళి దేవుణ్ణి ప్రార్థిస్తారు, దాన్ని నిర్మించడానికి వేలకు వేలు చందాలు వసూలు చేసి, ఆర్థిక సహాయం చేస్తారు. ముందు తరానికి మన కల్చర్ తెలియాలని ప్రోత్సాహకరమైన కార్యక్రమాలు ఎన్నింటినో ఏర్పాటు చేస్తారు. అనేక రకాల అసంతృప్తి కలిగినపుడు కోరికలు తీరడానికి మొక్కుకుని ముడుపులు కడ్తారు, ముడుపులు చెల్లిస్తారు. ఎంతో తపనతో దేవుణ్ణి ప్రార్థించడానికి వస్తారు. కాని ఏ పేరెంట్స్ కూడ ఇది జీవన విధానమని తలంచరు. తమ సంతానం నాలా ఇది వృత్తిగా చేపట్టితే వారికది సరిపడదు. నేను స్వేచ్ఛా జీవిని, నా మనసు కోరినట్లు ఆ భగవంతునికి నన్ను నేను అర్పించుకునే మనిషిని. ఈ జీవితం నా కొక కవచం, నానుండి అది తీసేస్తె నేను ఆయుష్షు హీనుణ్ణి అవుతాను. మాధవ సేవ నా గమ్యం, మానవ సేవ నా ధ్యేయం. నాతో జీవితం నీకేమిస్తుంది! నీపేరెంట్స్ ఉంటే నీలైఫ్ ఎలా ఉండేదో! వయస్సులో నీకంటె నేను పదేళ్ళు పెద్దవాడిని --"
"మీమెచ్యురిటీ వల్ల నాకు మేలె జరుగుతుంది. నాకు జీవితంలో ప్రశాంతత కావాలి. అది ఇచ్చె మహానుభావుని మనసు కావాలి." రెట్టింపైన గౌరవంతో అంది లీనత.
"నేను ఒక మామూలు మనిషిని. ఆత్మ నిష్ఠమగు బుద్ధిని ప్రతి చర్యలో చేర్చి కూర్చుకుని దినదినాభి వృద్ధి చెందె తేజో మయులే పరిపూర్ణ జ్ఞానులు. జీవితంపై ఆసక్తి వదిలి ఆత్మను తెలిసి ఫలాశలేక కర్మేంద్రియములగుండా కర్మ యోగమును నెరవేర్చు వారు మహానీయులు. వారు అల్పజ్ఞులైన వారికి చేయూత నిచ్చి వెలుగుబాటను చూప ప్రయత్నిస్తారు."
"నేను కోరుకున్నది, మీతో కలిసి జీవించె జాక్ పాట్ పొందాలని. నా మనసులో ఏముందో నాకు బాగా తెలుసు." అంది దృఢంగా.
లీనత మొహంలోని నిశ్చయత చూసి అతను మాటాడలేక పోయాడు. ఒక క్షణం అలా చూసుకున్నారు. అతనిలో నిర్ణయం కదం తొక్కింది.
"విషయాలు రానిమ్ము, విషయాలలోన
కరణమ్ములను గూడ కలిసి పోనిమ్ము;
శాంతమై యుండెనే నాంతరంగమ్ము,
వంత వలదింక నావంతయును గూడ." ( ఒక కవి పలికారు.)
మమతకు నేడే పుట్టిన రోజు. సారధి ఆ కన్నియ చేతిని స్పృశించాడు. చెప్పలేని భావాలకు అందమైన భాష్యంలా. ఆమెలో ఉవ్వెత్తున లేచిన ఉషోదయం. తిలక్ కవిత అతని మనసులో కదలాడింది --ఇంటికున్న కిటికీలన్నీ తెరిచి అన్ని పవనాల్నీ ఆహ్వానించు.--
శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కదలదు-ఈ అందమైన, మధురమైన సుగంధాల బాల ఒక వీచికలా, ఒక తెమ్మెరలా....మేనేజరు, పార్థసారథి, లీనతకు పార్థుడయ్యాడు. సారధిగా తమ ఇద్దరిజీవితాన్నిముందుకు నడపడానికి నిశ్చయించు కున్నారు.
ప్రాజెక్టు డిసైనే చేసిన రెండేళ్ళకు టెంపుల్ తిరిగి రిటైర్డు హోమ్స్ కట్టడానికి ఇంట్రస్టు తీసుకుంది. లీనతను ఆర్కిటెక్టుగా ఉండమని అడిగారు. పార్థసారధి కూడ లీనతను ఎంకరేజ్ చేసాడు. లీనత నిరంజన్ కోసం ట్రై చేసింది. నిరంజన్ ఇప్పుడు ఫ్లోరిడాలో పెద్ద ఇల్లు కట్టుకుని అక్కడే ఫామిలితో సెటిలయ్యాడు. పార్థ హెల్ప్‌తో ప్రాజక్టు చేపట్టింది లీనత. టెంపుల్ కమిటి కూడ ఇతరులను ఇన్వాల్వు చేయ దలుచు కోలేదని, అన్నీ వాళ్ళె హేండిల్ చేస్తామని ఖచ్చితంగా చెప్పేసారు. ఎనిమిదేళ్ళలో ఆ చుట్టు పక్కల చాలా మార్పు వచ్చింది. గుడి చుట్టూ హిందూ కమ్యూనిటీ పెరిగి పోయింది. రిటైర్డు కమ్యూనిటి ఎపార్టు మెంట్సు ఫుల్లీ ఆక్యుపైడ్. ఎక్కడైనా లాండు చీపులో ఉన్నాయని తెలిస్తె

చూసి కొనె బాధ్యత లీనతకే వదిలేసారు. టెంపుల్ చుట్టు పక్క లాండ్సు కాక వర్జీనియాలో కూడ కొన్నిలాండ్సు టెంపుల్ ఆధీనంలో ఉన్నాయి. రెసిడెన్షియల్ అరేంజ్ మెంట్స్ అన్నీ లీనత చూసుకుంటుంది. టెంపులు పనులు అంటె తల్లి, దండ్రుల సేవ చేస్తున్నంత శ్రద్ధగా చూసుకుంటాడు పార్థసారధి.

"ఆనాడు నీ కిష్టమయిన డెసిషన్‌నే తీసుకున్నావు కదా!" అదే ప్రశ్నను మళ్ళీ అడుగుతున్న పార్థసారధి మాటలతో గతంలోంచి

*****ఇహంలోకి వచ్చి*****

తలెత్తి అతని వైపు చూసింది. ఎనిమిదేళ్ళ తర్వాత -ఆనాటిలాగ అంత సన్నగా లేడు. ఋష్యంత మంతా మనసునిండిఉన్నా పైకి మెత్తని నిశ్శబ్దం. జ్ఞాన సంపదతో పాటు కొంచెం వళ్ళు వచ్చింది. అక్కడక్కడా తెల్ల వెంట్రుకలు తొంగి చూస్తున్నాయి. ఆసాఫ్ గ్రే కళ్ళల్లోని ఆ సాధుత్వం అలాగే ఉంది. లీనత తనను తాను చూసుకుంది. కాస్త వొళ్ళు చేసింది. ఇద్దరు పిల్లలను కన్నాక అంతేలే అనుకుంది. బంగారు బొమ్మల్లాంటి ప్రశాంతి, ప్రసన్నలను తలుచుకుని మురిసి పోయింది. తన జీవితంలో వారిద్దరే కాక ఇంకా చాలా మంది పిల్లలు, పెద్దలు, ఎన్నో కుటుంబాలు ప్రేమను ఇచ్చి పుచ్చు కుంటున్నారు.

"రఘు, నిరంజన్‌ల ను చూసాక జీవితంలోనాక్కావలసిన దేమిటో స్పష్టంగా తెలిసి పోయింది."

"నా ప్రశ్నకు నీ జవాబేది?"

"మిమ్మల్ని ఉడికించాలని వెంటనే రిప్లై ఇవ్వలేదు, అంతకంటె బెస్ట్ డెసిషన్ లేదు. లవ్ ఎట్ ఫస్ట్ సైట్, మిరి మీకో.!"

"ముందు రోజునుండి నచ్చినా-ఆ రోజు చెప్పా పెట్టకుండా ప్రత్యక్ష మయినపుడు తిరిగి తీసుకోలేనంతగా మనసు నిచ్చాను. నా తలపులలో -నీవు వర్షా శరత్తుల నిబిడ సంగ మమున బొడమిన సంధ్యాకుమారి.-లా కనుపించావు." అప్పుడే తెలిసింది-

నీటిని ఎగరేసె నిప్పుంటుందని--(సినారె)

"ఈ నాటి వరకు బయట పడకుండా భలే ఉన్నారు. ఎక్కడా హింట్ కూడ ఇవ్వలేదు." అంది తృప్తిగా.

"మనిద్దరికిఆదేవుడి ప్రేమ కూడ అవసరం. చిన్నగా శ్లోకం ఒకటి చదివాడు."

మూకం కరోతి వాచాలం
పంగుం లంఘయతే గిరిం ।
యత్కృపా తమహం వందే
పరమానంద మాధవమ్ ॥ --(స్వామి శంకరానంద)

(ఎవరి దయ కలిగినచో, మూగివాడు దడదడ మాట్లాడ గల్గునో
కుంటివాడు గబగబ కొండలను దాటి వేయనేర్చునో,
అట్టి పరమానంద మాధవునికి ప్రణమిల్లు చున్నాను.)

సహవాస ఫలితమని ఊరకే అన్నారా!

లీనత మదిలో పదిలంగా కదులుతున్న కృష్ణశాస్త్రి గారి పదాలు పైకే ఉచ్చరించింది.

"సర్వేశ్వరుని హస్త జలజ యుగ్మమున
విశ్వమే హాయిగా విశ్రాంతి జెందె..."--

ఇద్దరూ అలా నడుస్తూ పార్కులో ఆడుకుంటున్న ప్రిల్లల వైపు నడిచారు.

---

## ఇరుగు – పొరుగు

ఇరుగు పొరుగుకు సాయపడితే
మనకు కూడా మేలు జరుగు!
దృష్టి లోపం కళ్ళ దయితే
కళ్ళు 'జోడు' ను మోయగలవా?!
ఇరుగు–పొరుగు, ముక్కు చెవులు
'జోడు' మోసి సాయపడవా?!
దారి చూపే కళ్ళ రుణమును
అది జోడు మోసి తీర్చుకొనవా?!
ఎందుకొచ్చిన మోత బరువని
అది జోడు మోయక వదలి వెడితే
దారి కానక మనిషి పడితే... ?!

కళ్ళ సంగతి దేవుడెరుగు!
మూతి పళ్ళు ముందు విరుగు!
ముక్కు' పచ్చడి'! చెవుల 'దిబ్బడి'!!
ఒక్క క్షణమున ఇన్ని జరుగు!
కనుక ఇరుగు పొరుగుకు సాయపడితే...
మనకు కూడా మేలు జరుగు!
'పంచేంద్రియాల' సాక్షిగా!!

– మద్దూరు లక్ష్మీనరసింహారావు

**Hyderabad, AP**

# తస్లీమా నజరీన్ కవితలు

స్వేచ్ఛానువాదం-పి.వి.జి.

## నాలిక

మనిషి మరొక మనిషిని మెచ్చుకునే రోజులు కావివి
కుక్కల్ని, రెండో మూడో పిల్లుల్ని కూడా, ఇంట్లోనే పెంచుకుంటారు
చక్కగా స్నానం చేయించి తిండిపెడతారు కుక్కలికి
తమ పిల్లుల పేరు ప్రఖ్యాతులు, నడకలు
ఎంతో పొగుడుకుంటారు.

పెద్దగా చెప్పుకుంటారిప్పుడు
బొగ్గులు, కలప, బట్టలు గురించి.
ఇటికల్ని, రాళ్లని, కర్రల్ని పొగుడుతున్నా
ఏమయింది
నాలిక స్వభావం మారింతర్వాత.

## పరిచయం

నే ననుకున్నంత మగాడు కాదతడు
సగమే ఉంది మగతనం
మిగతాది లేదతనికి.

ఒక జీవిత కాలం సాగిపోతుంది.
ఒక్కడితో కూర్చుని, పడుకుని గడిపేస్తావు
కాని అతన్ని గురించి ఎంతని తెలుసుకోగలవు?
అతను నాకు పూర్తిగా తెలుసని
ఎన్నాళ్లనుంచి భ్రమించానో
నాకు తెలిసిన వ్యక్తి కాదతను
తెలిసిన నిజానికి
నా ఊహకి సంబంధమేలేదు

నేననుకున్నంత మగవాడు
మాత్రం కాదు
సగం పశువు, సగం మనిషి.

## శీలము

ఆడపిల్లవి నువ్వు
ఆ విషయం మాత్రం మరచిపోకు.
గడపదాటి అడుగెట్టావో
మగాళ్లు ఎగాదిగా చూస్తారు
సందులో
నడచిపోతూంటే
వెంటబడతారు మగాళ్లు
ఈల వేస్తారు
సందు దాటి పెద్దవీధిలో కాలెట్టగానే
చెడుమాటలంటారు నిన్ను మగాళ్లు
చెడిన మనిషివంటారు నిన్ను మగాళ్లు
శీలవతివి కాకపోతే
వెనక్కి తిరిగి వెళ్లిపోతావు
శీలవతివి అయితే
ముందుకి సాగి నడుస్తావు
ఇప్పుడు నడుస్తున్నట్లే.

## నమ్మే హస్తాలు

నేను కుడి వేపునా లేను, ఎడమవైపునా లేను
నా స్వంత భూమి మీదున్నాను.
మతంకాదు
పనిచేసుకు బతికే
క్రమబద్ధులైన జనాలు కావాలి
ఖూనీ కాదు
నిజాని వెతుక్కునే
పరిశుద్ధమైన చక్కని ముఖాలు కావాలి

నా భూమికి తగిన కళలు కావాలి
నా దేశానికి తగిన రాజకీయాలు కావాలి.

మనుషుల నగ్న దేహాలపై
ఆయుధాలు కాదు బట్టలు కావాలి
మనుషుల కృంగిపోతున్న మనసులకి
ఆకలి కాదు అమృతం కావాలి
దారిద్ర్యపు పూరి గుడిసెల్లో
వినడానికి మద్దెల దరువులు కాదు
తినడానికి మెతుకులు కావాలి
నాభూమిమీద బతకటానికి
అనువైన యిల్లు
చచ్చేవరకు బతకుతానన్న హామీ కావాలి

అణగదొక్కబడుతున్న అనాథ జీవితాలకి
అడుక్కోవటంకాదు అర్థం చేసుకోవటంకావాలి
కష్టాలకి గురవుతున్న
ప్రతి యింటిలోనూ
అవసరానికి ఆదుకునే పిల్లాడు కాదు
ఆరోగ్యమయిన శిశువు కావాలి

అణగ దొక్కుతున్న దుర్మార్గుల రక్తం
నా నేల మీద ప్రవహింపచేసి
విషాదాన్ని పక్కకి తోసిపారేస్తా.
తరగని ఈ సూర్యరశ్మిలో అందుకనే
చేతులు చాచుకున్నా నేను
వేలాది వేలు నన్ను నమ్మే చేతులు
నా చేతులతో కలవాలి.

## పారిపో! పారిపో!

కుక్కల మూక ఒకటి
నీ వెనకాల పడింది
గుర్తుంచుకో, రేబీస్.

మగాళ్ళ మంద ఒకటి
నీ వెనకాల పడింది
గుర్తుంచుకో సిఫిలిస్

## సరిహద్దు

కొంచెం తెలివి తేటలొచ్చాక
లోకం అంతా చూద్దామని
రక రకాల స్వరూపాలు
వివిధ చిత్ర వర్ణాలు
మంచి మంచి వాసనలు
అన్నీ పరికిద్దామని
గడపదాటి అడుగెట్టగానే
వద్దన్నారు వాళ్ళంతా.

ఈ గదిగోడే నీ సరిహద్దు
ఈగదిపైన కప్పే నీ ఆకాశం
ఈ మంచం, ఈ తలగడా
ఈ ఘుమఘుమలాడే సబ్బు, టాల్కం పౌడరు
ఈ నీరుల్లి, వెల్లుల్లి
ఈ సూది దారం
గలేబులమీద రంగురంగుల పువ్వులు
కుట్టుకుంటూ కూర్చునే
తీరికైన మధ్యాహ్నాలు
ఇది నీ జీవిత పరిధి.

మెయిన్‌గేటుకున్న
పెద్దతాళంకప్పతీసి
షికారుగా తిరగటానికి
అవతలపక్కఎంతచోటుందో
చూద్దామనుకుంటే
వద్దన్నారు వాళ్ళంతా.
తోటలో విత్తనాలు చల్లు
తోటకూర, ఆనపకాయ
ఇక్కడా అక్కడ కుండీలలో
రెండేసి రకాల కేక్టస్ మొక్కలు
పసుపు రంగు గులాబీలు
ఈ దొడ్లో ఈ నున్నటి ఖాళీస్థలం
ఇదీ నీ జీవిత పరిధి.

## సుఖమైన దాంపత్యం

నా జీవితం మట్టి ముద్దలాగ
మగాడనే దుర్మార్గుడి చేతిలో చిక్కుకుంది.
నా వళ్ళంతా అతని స్వాధీనం కావాలంటాడు,
తలుచుకున్నపుడు మొహంమీద ఉమ్మెయ్యడానికి
చెంపమీద ఫెళ్ళున కొట్టడానికి
పిర్రల మీద గిల్లుగిల్లటానికి.
తలుచుకున్నపుడు నన్ను వివస్త్రను చేసి
నా నగ్నసౌందర్యాన్ని తనచేతిలో బంధించటానికి.
నా కళ్ళు దొలిచెయ్యటానికి
నా కాళ్లు కట్టి పారెయ్యడానికి
సంకోచించకుండా అనుకున్నప్పుడల్లా
కొరడాతో కొట్టడానికి
కావలిస్తే నా చేతులు, వేళ్లు నరికెయ్యడానికి
నా పచ్చిగాయాలమీద ఉప్పురుద్దడానికి
నా కళ్లలో నూరిన కారం చల్లటానికి
నా తొడలని బాకుతో గుచ్చి
నన్ను తాడేసి ఉరితియ్యటానికి.

నే నతన్ని ప్రేమిస్తానని
నా వంటరి గదిలో రాత్రివేళ
నిద్రలేక, భయంతో వెక్కి వెక్కి ఏడుస్తూ
అతని కోసం వేచివుంటానని
నా హృదయం అతని అదుపులో
ఉంచుకోవాలనుకుంటాడు.

కళ్ళనీళ్ళు కార్చుకుంటూ
రొట్టెలు కాల్చి పెడతానని
అతని దుర్మార్గపు శరీరంలోంచి
ఊరి స్రవించే ద్రవాలన్నీ
అమృతంలా ఆస్వాదిస్తానని
అతన్ని ప్రేమిస్తూ కరిగి పోతాననీ
మరొకర్ని కన్నెత్తి చూడకుండా
జీవితం అంతా నా ప్రాతివ్రత్యానికి
ఋజువు చూపించుకుంటూ
అతన్ని ప్రేమిస్తూ ఉన్మత్త ఆవేశంతో
ఒక అర్థరాత్రి
ఆత్మ హత్య చేసుకుంటానని.

## సెల్ఫ్-పోర్ట్రెయిట్

నమ్మకంలేదు నాకు దేవుడంటే
సంభ్రమాశ్చర్యాలతో
చూస్తుంటాయి నా కళ్ళు ప్రకృతిని
అభ్యుదయపు హస్తాలని
పట్టుకునివేలాడుతూ
ఎంతముందుకి సాగిపోదామన్నా
సంఘ సంకెళ్ళు
నా బట్టలు పట్టుకుని
నన్ను వెనక్కి లాగేస్తాయి

రాత్రిపూట నడిజామున
నగరం అంతా నడవాలనుకుంటా
ఎక్కడబడితే అక్కడకూర్చుని ఏడవటానికి.

నమ్మకం లేదు నాకు దేవుడంటే
మతరాక్షసులు ఇంటింటికి వెళ్ళి
సంఘాన్ని ముక్కలుముక్కలు చేస్తాయి కులాలతో,
మానవజాతినుంచి విడదీస్తాయి ఆడవాళ్ళని.
నేనూ అలా విడగొట్టబడ్డదాన్నే
నాకూ మానవహక్కులు లేకుండా చేశారు
తెలివిగల రాజకీయవాది
వర్గాలపేర పరులని దోచుకోవటం
దుయ్యబడుతూంటే
చప్పట్లు కొడతారందరూ
ఆడజాతిని దోచుకోవటం
ప్రకటించే పదాలన్నీ
తెలివిగా తీసేస్తాడు తన ఉపన్యాసంలోంచి
ఉదాత్త శీలురులా కనిపించే
వీళ్ళ సంగతి నాకు తెలుసు.

ప్రపంచం అంతటా, మతం
తన అష్టాదశహస్తాలని చాచుకుంది
నా ఒంటరి కత్తి సాముతో
ఎన్ని ఎముకలు విరగ కొట్టగలను?
అంతటా అల్లుకు పోతున్న వలలాంటి
కుల మత ద్వేషాలని
ఎంతని చించిపారెయ్య గలను?

## శరీర సిద్ధాంతం

ఈ నా శరీరం
ఎన్నాళ్ళనుంచి తెలుసోనాకు
ఒకోసారి నేనే గుర్తు పట్టలేను
ఓ ముదిరిన గరుకైన హస్తం
వేరు వేరు వంకలతో
గంధంపూసిన నా చేతిని తాకితే
నా నరాల స్వగృహంలో
ఒక గంట మోగుతుంది
ఓ గంట మోగుతుంది.

ఇది నా స్వంత శరీరం
ఈ శరీర భాష నాకు తెలియదు
తన కథని తనభాషలో తనే చెబుతుంది
ఈ వేళ్ళు, కళ్ళు
ఈ పెదిమలు, మెత్తని పాదాలు
ఇవేవీ నావి కావు.
ఈ చెయ్యి నాదే
కాని దీన్ని సరిగ్గా గుర్తు పట్టలేనుగా.
ఈ పెదిమలు నావి,
ఇవి నా స్తనాలు, నా పిర్రలు, నా తొడలు;
అయినా ఈ కండరాలు, ఈ చర్మపు రంధ్రాలు
ఏవీ నా మాట వినవు,
నేను చెపినట్లు నడుచుకోవు.

ఈ నా నరాల రెండంస్తుల భవనంలో
ఓ గంట మోగుతుంది
ఈలోకంలో మానవుడికా, ప్రకృతికా
ఎవరికి ఆటవస్తువుని నేను?

నిజానికి, మానవుడు కాదు
ప్రకృతి నన్ను మోగ్రిస్తుంది
దాని కోరికలకే వీణని నేను

మనిషి స్పర్శకి లేస్తానేను
నిద్రలోనున్న బాల్యావస్థనుంచి
నా సముద్రంలో పెద్ద కెరటం బయల్దేరుతుంది
నా రక్తమాంసాలలో
మధురమైన ప్రేమ సుగంధం ఉంటే
అది ప్రకృతి పలకరించినదే
దాని కోరికలకే వీణని నేను.

## దరిద్రం

దరిద్రం అంటే ఏమిటనడిగితే
ఇంట్లో బియ్యంలేకపోవటం
చేపలు లేకపోవటం అంటారు
కొందరు నిట్టూర్పు విడిచి
బట్టలు లేకపోవటమంటారు
మరికొందరు రెండుమూడు నిముషాలు
ఆలోచించి కిందకిపైకి తలూపుతూ
ఉండటానికిల్లు లేకపోవడమండీ అంటారు

అతి సామాన్యమైన ఒక దరిద్రం
ఆలోచనలు లేకపోవడం గురించి మాత్రం
ఎవ్వరూ ఏమీ మాట్లాడరు.
తిండి బట్ట ఉంటే సరిపోతుందా?
చెత్త బురద తినే పందులు
అవి తప్ప ఇంకేం తినవు
జీవితం అంతా అవి తింటూనే గడుపుతాయి
జీవితంలో మరొక ధ్యేయం లేదు వాటికి

తినటం, బట్టలేసుకోవడం, నిద్ర పోవడం
ఇవేనా మనుషులు చేసే పనులు?
మిగతా వాటితో ఏ సంబంధంలేదూ వాళ్ళకి?

భావదారిద్ర్యం ముందు పోగొట్టుకోవాలి
లేక పోతే మనిషి జీవితం
కుక్కలు, ఆవుల బతుకుకన్న
అర్థావిన్నమవుతుంది.

## అవతలిగట్టు

ముందుకి సాగి పోతా నేను
వెనకనించి కుటుంబం అంతా పిలుస్తోంది
చీరకొంగట్టుకుని బిడ్డ లాగుతోంది
గుమ్మంలోఅడ్డునిలబడ్డాడు భర్త
అయినా వెడతాను

ఎదుట ఒక నది తప్ప ఏమీ లేదు
దాటతాను
నాకు ఈత వచ్చుకాని వాళ్ళు నన్ను
ఈదనివ్వరు దాటనివ్వరు

అవతలగట్టున ఏంలేవు
విశాలమైన భూములు తప్ప
ఆ విశాల శూన్యతని తాకుతూ
గాలికెదురేగి పరిగెడతా
ఊగిసలాడించే ఆ గాలి ధ్వనులు
నాకు నాట్యం చెయ్యాలనిపిస్తాయి.
ఎప్పుడో ఒకసారి నాట్యం చేసాకే
వెనక్కితిరిగి వస్తాను

చిన్నంతనంలో లాగ హాయిగా
ఆడుకుని ఎన్నాళ్ళయిందో
ఎప్పుడో ఒకసారి
పెద్దహడావిడి చేసి హాయిగా ఆడుకుని
వెనక్కి తిరిగి వస్తాను

ఏకాంతపు ఒడిలో
తల వాల్చుకుని
ఏడ్చి ఎన్నాళ్ళయిందో
మనసార ఒకరోజున ఏడ్చి మరీ
వెనక్కి తిరిగి వస్తాను

ముందు ఇంకేమి లేదు
ఒక నదీప్రవాహం తప్ప
ఈత వచ్చును నాకు
ఎందుకెళ్ళ కూడదు నేను
ముందుకి నే వెడతాను

Taslima Nasrin hails from Bamgladesh. A gynecologist and aneshesiologist by training, she is well known as a poet, columinst, novelist and feminist. Her bold criticism of the Bengali Soceity earned her not only the admiration of the intellectuals and critics, but also the eire and distrust of the muslim fundamentalists in her country. Her criticisms of the muslim religious scriptures made her into a target for the militants. and she had to go into hiding. Finally she accpted an offer of assylum from Sweden and now lives there as a guest of Swedish PEN writer's organization.

The translations presented here are based on the English translation of Taslima's poetry by Carolyn Wright, who is a visiting scholar in the Asian Studies Program at Emory University--P.V.G.

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

## Financial Strategies for the 90's

- **Business** ✦ **Executive**
- **Professional** ✦ **Personal**

**Compensation Benefit Investment College Funding Pre-Retirement Estate Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
*President*

**(800) 469-5592**

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

- **STOCKS & BONDS**
- Treasuries & Options
- IRA and Pension Plans
- Mutual Funds
- Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

***Clearing Agent***
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***



# KALA-BHAVAN

( School of Indian Dances )

is glad to announce that
***KUCHIPUDI*** dance
classes are being conducted by

**Indira Sree Ram**
(Disciple of Vempati Chinna Satyam)

***at New Jersey, Queens,***
***Long Island and Connecticut***



**We are also holding a "KUCHIPUDI" DANCE SUMMER CAMP.**
**Please call for further information and for the nearest location to you.**

**516-775-1389** **203-847-3785** **908-985-5156**

# ఆనందనిలయం

–హైమావతి చిరువోలు, N.Brunswick, NJ

సరళ: ఏమిటి మంగళా నాలుగు రోజులనించి కాలేజికి రావటం లేదు, ఒంట్లో బాగా లేదా?

మంగళ: ఒంట్లో సుస్తీ లేదు కాని, ఇంట్లో సుస్తీగా వుంది.

సరళ: ఇంట్లో ఎవరికన్నా బాగా లేదా?

మంగళ: అందరం బాగానే వున్నాము. ఇంటికి రాగానే అందరికి తిండి కావాలి కదా అది చేసేవాళ్ళు లేరు. మా తమ్ముళ్ళు ఇద్దరూ చిన్నవాళ్ళు కదా, మొన్న నేను కాలేజి నించి వచ్చేసరికి వాళ్ళు ఇద్దరూ ఏడుస్తూ కూర్చున్నారు ఆకలి వేస్తోందని. ఇంట్లో ఎక్కడ వెతికినా తినటానికి ఏమి కనిపించలేదు. అప్పుడు దబ్బున అవుతుంది కదా అని ఉప్మా చేశాను. వాళ్ళు ఆకలిమీద తింటుంటే వాళ్ళని చూస్తుంటే నాకు ఎంత జాలివేసిందో! వాళ్ళు అది తిని, హోంవర్కు చేసుకుని ఆడుకోవటానికి వెళ్ళారు.

సరళ: ఎవరో తలుపు కొడుతున్నారు నేను వెడతాను.

మంగళ: సరే థాంక్సు వచ్చినందుకు. ఎవరో చూస్తా వుండు. నాన్నగారు వచ్చారు.

సరళ: నమస్తే అంకుల్.

రామనాధం: నమస్తే. బాగున్నావా? ఫైనల్ ఇయర్ అనుకుంటా, బాగా చదువుతున్నావా?

సరళ: చదువుతున్నా అంకుల్, వెళ్ళి వస్తా మంగళా.

మంగళ ప్లేటులో ఉప్మా పెట్టి తెచ్చింది.

మంగళ: ఇవాళ తొందరగా వచ్చినట్టున్నారు కదా నాన్నా.

రంఘనాథ్: అవునమ్మా పని అయిపోయింది, విసుగ్గా ఉంది. రోజు కాఫీ తాగి ఇంటికి వస్తాను. ఇవాళ కాఫీ కూడా తాగలేదు. ఇంటికి రాగానే టిఫెన్ కూడా తింటున్నాను. ఎందుకు చేశావమ్మా నీకు ఆకలి వేసిందా? '

మంగళ: లేదండి నాకు ఆకలి వేసినా ఒర్చుకుంటాను. నేను వచ్చేటప్పటికి తమ్ముళ్ళు ఇద్దరూ ఏడుస్తున్నారు. ఏమిటి అని అడిగితే ఆకలేస్తోంది, తినటానికి ఏమి లేదు అన్నారు. అందుకని చేశాను. తిని ఆడుకోవటానికి వెళ్ళారు. లేకపోతే ఇంకా అలాగే ఏడుస్తూ కూర్చుని ఉండేవాళ్ళు. నిన్న రాము తొందరగా వచ్చాడుట. ఏమి తిన లేదు బిక్కమొహం వేసుకుని గడపలో కూర్చున్నాడులా ఉంది. పక్క ఇంటి రాధమ్మగారు చూసి ఎందుకు అలా ఉన్నావు అని అడిగిందిట. ఆకలిగా ఉంది. మా అమ్మ ఇప్పుడే రాదు అని చెప్పాడుట. మా ఇంటికి రా, మా మురళి తింటున్నాడు నువ్వూ తిందువుగాని అని తీసుకు వెడుతుంటే రాజా కూడా వచ్చాడుట. ఇద్దరికి పకోడీలు పెట్టి పాలు ఇచ్చిందిట. అలా అయిందని అమ్మతో చెపితే 'గడపలో కూర్చుని ఏడవనక్కరలేదు రోజు ఎవళ్ళ ఇంట్లోనో తినకోడదు. తలుపులు వేసుకుని ఇంట్లో కూర్చో' అని కోప్పడిందిట. అందుకని తలుపులు వేసుకుని ఏడుస్తున్నారు. నిన్న అమ్మని అడిగారుట, బ్రెడ్ అన్నా వుంటే తినేవాళ్ళ కదా అని. 'పోయిన వారం మహిళామండలి మీటింగ్ ఉంది అందుకని బజారుకు వెళ్ళలేదు. అప్పుడే ఎంత గొడవ జరుగుతోందో, నా అవస్త ఎవరూ చూసేవాళ్ళు లేరు. ఆఫీసు, అది అవగానే మహిళామండలి, ఇంటికి రాగానే ఆకలి మొహాలతో నా వంక అదోలా చూస్తూ వుంటారు. నేను షికారుకి వెళ్ళి వచ్చినట్టు' అని కోప్పడిందిట.

రంగనాథ్‌గారు, మా నాన్నగారు మంచి ఉద్యోగం హోదాలన్నీ వున్నాయి. మా అమ్మ మాధవి, బి.ఎ. చదివింది. దానితో చిన్న ఉద్యోగం చేస్తోంది. నాన్నగారు 'నీకు ఉద్యోగం ఎందుకు నా జీతం మనకి పుష్కలంగా సరిపోతుంది హాయిగా ఉంటున్నాము. నీ ఉద్యోగం మూలాన పిల్లలు అవస్త పడతారు. రాము, రాజు ఇంకా చిన్నవాళ్ళు. మంగళ లాగా కాలేజికి వెడితే ఫరవా లేదు. ఈ ఏజ్‌లో వాళ్ళకి తల్లి తండ్రుల ఆదరణ అవసరం. అందులో తల్లి మరీ అవసరం' అని చెప్పారు. వింటేనా! 'నాకు స్వతంత్ర భావాలు ఎక్కువ , మీ డబ్బు నాకు వాడుకో బుద్ధి కాదు అందుకని ఉద్యోగం చేస్తాను' అని గొడవ చేస్తే సరేనన్నాను. ఇప్పుడు ఎంత అవస్త అవుతోందో! నా జీతం తెచ్చి తనకే ఇస్తాగా అది ఖర్చుపోట్టుకో అంటే వినదు. చదువుకున్న పెళ్ళాం కావాలని మాధవిని పెళ్ళి చేసుకున్నాను, అది తప్పు ఆలోచనేమో. అనుకున్నది ఒకటి అయినది ఇంకొకటి.

మంగళ: అలా ఎందుకు అనుకుంటారు నాన్నా?

రంగనాథ్: ఇల్లు, పిల్లలు ముఖ్యంగాని డబ్బుకి అంత ప్రాముఖ్యం ఇవ్వకూడదు. మొగుడికి చిన్న ఉద్యోగం అయి ఒకళ్ళ జీతం చాలకపోతే అప్పుడు తప్పని సరి. అన్ని విధాలా బాగున్నా అవస్త పడి ఇంట్లో వాళ్ళని అవస్త పెట్టటం ఎందుకో. ఇలా డబ్బు వున్నవాళ్ళు కూడా ఉద్యోగాలకి ఎగపడితే అసలు డబ్బు లేని వాళ్ళకి ఉద్యోగాలు దొరకటం లేదు. వాళ్ళు ఆర్థికంగా అనేక తిప్పలు పడుతున్నారు. ఏవిధంగా చూసినా అందరూ బాధ పడుతున్నారు. దీనికి అంతకి సరి అయిన ఆలోచన లేకపోవటం. పోనీ నేను వారానికి సరిపడ అన్నీ తెస్తాను అంటే అదీ పనికిరాదు. అఖ్ఖర్లేనివి అన్నీ తెచ్చి డబ్బు వేస్తు చాస్తానుట. ఎలా ఈ సంసారం లాక్కురావాలో తెలియటం లేదు. రాము, రాజు చిన్నవాళ్ళు, తెలిసి తెలియని ఏజ్. నిన్ను కాలేజికి పంపి చదివిస్తున్నాను, నువ్వు కూడా ఇలాగే తయారు అయితే చేసుకున్నవాడికి ఎంత అవస్తో చూస్తున్నావు కదా?

మంగళ: ఇప్పుడే ఏమి నిర్ణయించకండి నాన్నా. మీకు మల్లే పెద్ద ఆఫీసరు వస్తే ఉద్యోగం చెయ్యను. చెయ్యవలసిన పరిస్థితి అయితే తప్పదు కదా. మహిళామండలిలో మాత్రం చేరను అది గ్యారంటీగా చెప్పగలను. మహిళామండలి కార్యక్రమాల మూలంగానే అమ్మకి తీరుబడి వుండటం లేదు. ఒక ఉద్యోగమే అయితే అయిదు గంటలకి ఇంటికి వచ్చేది. తనకి పేరు, పొగడ్తలు కావాలి. నాకు అల్లాంటివి అక్కరలేదు. ఇంక నాలుగు, ఐదు ఏళ్ళకి వీళ్ళు కాస్త పెద్దవాళ్ళవుతారు అప్పటి దాకా నేను పెళ్ళి చేసుకోను. నేను మూడు రోజులనించి కాలేజికి వెళ్ళటం లేదు. అందుకే సరళ వచ్చింది. పరీక్షలు దగ్గరికి వస్తున్నాయి కదా ఇంట్లో చదువుతున్నానని చెప్పాను. కాని అది నమ్మినా, నాకు తమ్ముళ్ళ మీద బెంగ అని దానికి తెలుసు. వాళ్ళ చేత బాగా చదివిస్తున్నాను. వాళ్ళకి పరీక్షలు దగ్గిరికి వస్తున్నాయి కదా.

రంగనాథ్: నువ్వు రేపటినుంచి కాలేజికి వెళ్ళు. నేను నాలుగు గంటలకి వచ్చేస్తాను. వచ్చేటప్పుడు వాళ్ళకి ఏదన్నా టిఫెన్ పట్టుకు వస్తాను. నీ చదువు పాడుచేసుకోకు అమ్మా. ఉద్యోగం చేసినా చెయ్యక పోయినా డిగ్రీ ఉండాలి. అమ్మకి నచ్చజెప్పి మహిళామండలికి వెళ్ళ వద్దని చెపుతాను. వింటే మంచిదే, వినకపోయినా చేసేది ఏమి లేదు. అదిగో అమ్మ మాటల్లోనే వచ్చింది. ఏమిటి దొరసానిగారూ ఇవాళ ఇంటికి తొందరగా వచ్చేశారు.

మాధవి: ఏమి లేదు మీరు తొందరగా వస్తారని కల వచ్చింది. అందుకని తొందరగా వచ్చాను. ఏమిటి తండ్రి, కూతురు నా మీద ఏం చెప్పుకుంటున్నారు మాటల్లో వచ్చానంటున్నారు?

రంగనాథ్: మంగళకి చెపుతున్నాను నిన్ను చదివిస్తున్నా నువ్వు కూడా అమ్మలా గ బిజి అయిపోకు చేసుకున్నవాడికి, పిల్లలకి కష్టం అని చెబుతున్నాను. నువ్వు ఎందుకు ఇంత కష్ట పడుతున్నావో నాకు అర్థం కావటం లేదు. మనకి వచ్చేది హాయిగా ఎంజాయ్ చెయ్యవచ్చు అందరం హాపీగా వుండేవాళ్ళం నీకు అర్థం కావటం లేదు. నువ్వు తెలుసుకున్నప్పుడే మారతావని వూరుకుంటున్నాను. కాని మళ్ళా చెప్పవలసి వచ్చింది.

మాధవి: నాకు తెలుసు మీరు ఎందుకు చెప్తున్నారో! రాజు, రాము చెప్పి వుంటారు.

రంగనాథ్: వాళ్ళు ఏమి చెప్ప లేదు. మంగళ కాలేజి నుంచి వచ్చేటప్పటికి ఇద్దరూ తలుపులు వేసుకుని ఆకలి అని ఏడుస్తున్నారుట. అందుకని అది మూడు రోజులనించి కాలేజికి వెళ్ళటం లేదుట. ఇంట్లోనే చదువుకుంటోందిట.

మాధవి: నాకు తెలుసు వూరికే చదువు కోవటానికి మానింది అనుకున్నాను. వీళ్ళకోసం మానేసిందా? అందుకే నేను ఆఫీసు అవగానే ఇంటికి వచ్చేశాను. మహిళామండలి వాళ్ళు ఫోన్ చేశారు రమ్మని. నాకు కుదరదు ఇంటికి వెళ్ళాలి అని చెప్పేశాను. ఇంక అక్కడికి రావటం కుదరదు ఆఫీసు అవగానే ఇంటికి వెళ్ళాలి. మా అబ్బాయిలిద్దరూ చిన్నవాళ్ళు వాళ్ళని చూసుకోవాలి అని చెప్పేశాను.

రంగనాథ్: మంచి పని చేశావు మాధవీ! అప్పుడే ఇంత తొందరలోనే ఇలాంటి నిర్ణయం తీసుకుంటావని అనుకో లేదు.

మాధవి: ఇప్పుడే అవసరం కదా ఇంకా నాలుగేళ్ళు పోతే వాళ్ళు కొంచెం పెద్దవాళ్ళు అవుతారు. వాళ్ళు మానేజ్ చేసుకుంటారు. అందుకని వెంటనే చెప్పేశాను రానని.

మంగళ వచ్చి అమ్మని చుట్టుకుపోయింది చిన్న పిల్లలాగ ఇద్దరికి కళ్ళ నీళ్ళు వచ్చాయి. రంగనాథంగారు ఆ దృశ్యాన్ని తెల్లబోయి చూస్తున్నారు. ఆయనకి వెంటనే ఇంకొక ఆలోచన వచ్చింది.

రంగనాథ్: మాధవీ నువ్వు మహిళామండలిలో రోజూ చేసే పనికి ఇంకెవరినన్నా ఉద్యోగం లేని ఆవిడని పెడితే? ఆవిడ జీతం నేను ఇస్తాను. ఇంకోళ్ళకి సహాయం చేసినట్టు అవుతుంది. మీకు రెండు పనులు చేసే కష్టం తప్పుతుంది. ఏమంటావ్?

మాధవి: నేనూ సరిగ్గా అదే అనుకున్నానండి. నా జీతం మీకెలాగూ అక్ఖర్లేదు. ఆ డబ్బు ఇచ్చి ఎవరినన్నా పెట్టమని చెపుదామనుకున్నాను. మీకు అదే ఆలోచన వచ్చింది. ఆవిడకి రేపు చెపుతాను. సంతోషిస్తుంది. నీ జీతం ఎందుకు అది నీ ఇష్టం వచ్చినదానికి ఖర్చు పెట్టుకో. మనకి డబ్బుకు ఇబ్బంది లేదు. ఇంకొకళ్ళకి జీవనోపాధి కల్పించిన వాళ్ళం అవుతాము. ఎంతో హాయిగా వుంది.

మంగళ: ఇవాళ పండగ చేసుకుందాంమా నాన్నా!

రంగనాథ్: ఇంక మనకి రోజు పండగేనమ్మా అమ్మ తొందరగా వచ్చి అన్నీ చూసుకుంటుంది. నేను నాలుగు రోజులనుంచి ఆలోచిస్తున్నా ఏమి చెయాలా అని.

మాధవి: ఇవాళ ఆవిడకి చెప్పి ఇంటికి వచ్చాక హాయిగా ఉంది.

రాము, రాజు వచ్చి అమ్మని చుట్టుకుని 'అక్క ఉప్మా చేసి పెట్టింది. తిని హోంవర్కు చేసుకుని ఆడుకోవటానికి వెళ్ళాం. మురళి వాళ్ళింటికి రమ్మన్నాడు టిఫెన్ తినటానికి. మా అక్క చేసింది తిని వచ్చాం' అని చెప్పారు.

మాధవి: ఎంత హాయిగా వుందో ఇవాళ మనసు తేలికగా వుంది. హోటల్‌కి వెళ్ళి భోంచేసి సినిమాకి వెడదాం ఎన్నాళ్ళయిందో! ఏమంటారు అందరూ?

అందరూ ఒ.కె. అన్నారు. మా ఇల్లు ఆనంద నిలయం అయింది ఇవాళ.

---

# నేను

*( Inspired by Rabindranath Tagore's "Where the mind is without fear")*

–వేణు దశిగి
**Shelton, CT**

నేను......
నిర్భయుణ్ణి ధీబలుణ్ణి
తలయెత్తుకు తిరుగువాణ్ణి
జ్ఞానమనే పవనాలను
హాయిగా పీల్చువాణ్ణి
విజ్ఞానమనే పావురాన్ని
స్వేచ్ఛగా వదలువాణ్ణి

నేను......
అత్యుత్తమ గమ్యాలకు
దప్పికంటూ లేకుండా
శ్రమించుతూ పోవువాణ్ణి
మాటంటే మాటయనీ
దాన్నెప్పుడు తప్పననీ
నిశ్చయించు కున్నవాణ్ణి
సంకుచితపు భావాలను
అవి కట్టే కుడ్యాలను
భేదించుకు పోవువాణ్ణి

నేను......
మృతాలైన మూఢమైన
నమ్మకాల ఎడారుల్లో
ఇంకకుండ జంకకుండ
ఎండమావి కాకుండా
ఎంతెంతటి దూరమైన
ఎల్ల వాగులా సాగే
హేతువాది నైన వాణ్ణి

ఇలా కలలు కంటూ ఉన్న వాణ్ణి!

# సాహిత్య సమూహం విశేషాలు

–కలశ పూడి శ్రీనివాస రావు

సారస్వత సముహం నాలుగవ సమావేశం నవంబరు 2, 1996న శ్రీ వేమూరి కృష్ణగారింట్లో పావులూరి ప్రభావతి గారి ప్రతిభావంతమైన స్వీయ కవితా పఠనంతో మొదలై రెండు గంటల సేపు నిర్విరామంగా సాగింది. కథలు కవిత్వాల మధ్య చమత్కారాలతో, విమర్శలతో రమ్యంగా గడిచింది. శ్రీమతి కలశపూడి వసుంధర (పేరు పెట్టని అమెరికా పెళ్ళి సంబంధం), శ్రీ దేవరకొండ శ్రీనివాస రావు (శ్రీనివాస సహస్రం) గల్పికలు, శ్రీ మూర్తి భావరాజు (వయసొచ్చింది), శ్రీ కలశపూడి శ్రీనివాస రావు (బేరం) కథలు, పరిణం శ్రీనివాస రావు (బీ హేపీ), శాంతి కుమార్ (తువ్వాలు) కవిత్వం అంతా చదివి పేరు చెప్పుకోమని పజిల్ ఇచ్చారు, అందమైన కందంలో తండ్రికి జవాబు, విస్సావఝ్ఝల ప్రభాకర్ (సబ్బుబిళ్ళ), శ్రీ వేమూరి వేంకటరామనాథం (ఇంద్ర ధనస్సు) శ్రీమతి జనని కొచ్చెర్లకోట (అ–మెరికా), శ్రీమతి వేమూరి అరుణ (భావకవిత్వం) మీరు రాబోయే 'తెలుగు జ్యోతి' సంచికలలో చదువుతారు. కాని, సమావేశం లోని చణకులు, చమత్కారాలు, వాడుక తెలుగులోని సొంపులని వచ్చి చూడాలి, కాని అచ్చులో చదివి ఆనందిస్తాం అనుకోవడం అరకులోయలోని అందాల్ని అమెరికాలో విడియోలో చూడ్డమే అవుతుంది.

ఈ సమావేశానికి మరో ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే శ్రీ వేమూరి రామనాథంగారి 76వ పుట్టింరోజు పండగ విందు కూడా. సాహిత్యం అంటే అభిమానం ఉన్న వాళ్ళు పుట్టినరోజు పండుగలు జరుపుకొంటే ఇలా జరుపుకోవాలని శ్రీ రామనాథంగారు జరిపి చూపించి సూచించినట్లు నాకు తోచింది ఈ సమావేశం పూర్తి అయ్యేసరికి.

ఐదవ సమావేశం కొచ్చెర్లకోటకృష్ణ, జననిగారింట్లో డిసెంబరు 14, 1996 మధ్యాహ్నం 3:00లకు జరుగుతుంది. వివరాలకు:

| | |
|---|---|
| కొచ్చెర్లకోట కృష్ణ | 908–957–0404 |
| వేమూరి రామనాథం | 908–249–8468 |
| చులుకూరి శాంతికుమార్ | 908–389–3008 |

# ప్రేమ పిలుపు

పేరు ఏమిటో తెలియదు
ప్రతిరోజు, తెలతెలవారే వేళ
ప్రేమగా, ముద్దుగా, చిరునవ్వుతో
పలకరించి వెళ్ళుతావు

నీ మధుర పిలుపు, వినగానే
నిదురించే, నా మనసు మేల్కొని
నింగి, నేలలోనున్న, ప్రకృతి అందాలు చూచి
నవ్వుల పువ్వులా, అయిపోతాను

నీ, నా అనుబంధం ఏమిటోనని
నువ్వు ఇంతగా, అనురాగాలు కురిపించటానికి
నీకు, నేను, ఏంచేసానో అంతగానని
నిమిష, నిమిషం అనుకుంటాను

ప్రాపంచిక బంధాలు, ఎన్ని ఉన్నా
పలురకాల పనులు, ఎన్ని చూచినా
పదుగురు వచ్చి, అవి, ఇవి చెప్పినా
పొద్దున్నే, నీ ప్రేమ పిలుపులోని, తియ్యని
హాయిని ఎవ్వరు ఇవ్వలేరు

– పి. రాజ్యలక్ష్మి రంగారావు

Jamaica Estates, NY

# భారతీవిభవం

విస్సావఝ్ఝల కవనంలో
సబ్బుబిళ్ళ వేదాంతం
కలశపూడి కథనంలో
కమ్మని దోశల బేరం
దేవరకొండ చాతుర్యంలో
వేయినామాల మాధుర్యం
శాంతికుమారుని ఉత్తరంలో
ఒక అందమైన కందం
ఓరుగంటివారి వదనంలో
ఒక చిరుదరహాసం
వేమూరివారి సదనంలో
ఒక విందు భోజనం
రఘునాథుని సముఖంలో
సాహితీ సౌరభం
భావరాజు భావంలో
పదముల పొదుపుదనం
రామనాథుని లేఖినిలో
యింపైన ఇంద్రచాపం

పరిణం పలుకులలో
సొంపైన స్నేహభావం
ప్రభా కిడాంబి కంఠంలో
ప్రణతుల గానం
దుర్గాసతి గళములో
దివ్య కీర్తనం
పావులూరి పరిచయంలో
పద కవితల పఠనం
అరుణ స్వరాల రాగంలో
అన్నమయ్య గేయం
వసుంధరా దేవి వాక్యంలో
వివాహ యత్నం
శైలసుతా అంకంలో
చిన్నారి మురిపెం
జనని పలుకుల గరిమలలో
మెరిక లేని దేశం
అతిథి పుంగవుల పదములలో
అభినందన వర్షం

అన్నీ కలసిన శుభదినం
గీర్వాణికి, వాణికి, గర్వదినం
వేమూరి రాముని జన్మదినం
ఈ తెలుగు పడతికి పర్వదినం

వేమూరిసదనంలో నవంబరు 2న
జరిగిన 'సారస్వత సమూహం'
సమావేశపు సారం సంక్షిప్తం,
సంకలనం, సంస్మరణం.

*సాహితీ ప్రియులందరికీ*
*నమస్సుమాంజలితో...*

– సుప్రభ

**Morristown, NJ**

# మెఱపులు – కుటుంబము విలువలు

– వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

ఈ శీర్షికను "కుటుంబ విలువలు" గా కాక మధ్యనొక "ము" ఎందుకు దూర్చానో ముందు తెలుపుతాను. ("ము" బదులు "పు" చేర్చవచ్చును కూడ.) కుటుంబము అన్న సంస్కృతపదము, విలువలు అన్న తెలుగుపదం ఆక్రమంలో చేర్చితే అది దుష్టసమాసం అవుతుంది (మానవ వనరులు, ఆర్థికలోటు, రక్తకన్నీరు లాగా.) ఈ పదానికి సరియైన అర్థస్ఫురణ కల్గించటానికి బహుశా దాని ఆంగ్ల భాషాంతరీకరణ అవసరమేమోనన్న అనుమానంతో, ఇది "ఫ్యామిలీ వేల్యూస్" కు తెలుగు అని మనవి చేస్తున్నాను.

ఈమధ్య కుటుంబము విలువలను గుఱించి అమెరికాలో ప్రతిగడియ వాయుప్రసారాలలో వింటున్నాము. ఎన్నికల కోలాహలం ఇందుకొక కారణమయి ఉంటుంది. ఎవరు ఈ ధ్యేయాన్ని ఎక్కువగా ఆరాధిస్తున్నారు, అన్నదొక ఆకర్షక మంత్రంగా రాజకీయవేత్తలు భావిస్తున్నారు. మౌలికంగా, కుటుంబము విలువలకు విశిష్టమైన ప్రాధాన్యం ఉన్నదన్న సత్యం ఇందులో బైటపడుతుంది.

పైగా, "కుటుంబము విలువలు అంటే ఏమనుకున్నారు, అవే అమెరికా అనగా" అంటూ ఢక్క కొడుతూ ఉపన్యాసాలిస్తున్నారు పైస్థాయిలోని నాయకులందఱు. ఈ అంశంమీద వారు కేంద్రీకరించటానికి ఒక కారణం, బహుశః, ఆ విలువలు క్రమంగా తఱిగిపోతున్నవనియేమో. ఈ సందేహస్ఫురణకు ఆధారాలు లేకపోలేదు. రానురాను కుటుంబ జీవనం అనేకవిధాల కుంటుపడుతున్నది. కొన్ని యిళ్ళలో పిల్లలు ఆతల్లికో ఆతండ్రికో చెందనివారు. పదేళ్ళు నిండని పిల్లలు కూడ "డేటింగు" చేస్తూ చుంబనాది క్రియలకులోనైతే ఆటంక తెల్పటం,పిల్లల స్వాతంత్ర్యానికి అవరోధం కల్పించటమవుతుందని అనుకునే తల్లిదండ్రులు ఎందఱో ఉన్నారు. కొన్ని సంవత్సరాలక్రింద టి.వి.లో రాత్రిపూట ఒక ప్రకటన వస్తూఉండేది: "మీ పిల్లలు ఎక్కడ ఉన్నారో మీకు తెలియునా?" అని. ఈనాడు ఆప్రటన వస్తున్నట్లు నేను చూడలేదు. బహుశః ప్రశ్న వేసివేసి విసిగిపోయి ఉంటారేమో. ఈ ఉదయం (29 ఆగస్టు 1996) ఒక సి.బి.యస్. వార్తాలహరిలో విన్నాను: ఒక ముప్పది అయిదు ఏళ్ళ అనుభవంగల ఉపాధ్యాయిని ఒకతె అంటున్నది, "నేను ఉపాధ్యాయవృత్తి అవలంబించిన క్రొత్తలో పిల్లవాడు (పిల్ల) ఎవరైనా ఇంటి చదువు పని పూర్తిచేసుకు రాకపోతే, తల్లిదండ్రులకు టెలిఫోను చేసేదాన్ని; మఱునాటినుండి ఆ విద్యార్థి ఎన్నడు బకాయిపడటం జరిగేదికాదు. ఈనాడో, తల్లిదండ్రులే "ఆ, ఏదో ఇతర పనులలోనో, వినోదాలలోనో చిక్కుకుని బడిపని చేయలేదులెండి" అంటూ సమర్థింపులు, "అయితేయేం" అన్నధ్వని వస్తున్నాయి." కుటుంబము పట్టు ఈవిధంగా వదులవుతున్నది.

ఈ సిగరెట్లు, మత్తుపదార్థాలు, స్కూలుకు కత్తులు పిస్తోళ్ళు తీసికొనివెళ్ళటం, ఉపాధ్యాయులమీద దౌర్జన్యం చూపటం, ఇంటిలోనే తల్లిదండ్రులతో అసాధుభాషణలు చేయటం–ఇవన్నీ విపరీతంగా పెరిగిపోతున్నాయి. టి.వి.లో చాల ప్రసారాలలో రోజుకు రెండుసార్లుగా వచ్చే "బాదాఖానీ" (టాక్ షో) వింటే, చూస్తే, జుగుప్స కలుగుతుంది (హాస్యంకన్న యీ శబ్దంలోని భావం వేఱని తెలిసినవారికందఱకు). ఒక తల్లి తన కూతురు ప్రియునితో తానే సరసాలు సాగిస్తుంది; ఒక క్రొత్త వధువు తన పూర్వ విశృంఖలత పోయిందే అని విచారించి విడాకులకోసం ప్రయత్నిస్తూ ఉంటుంది; ఒకేతరుణంలో ఎందఱు మగవారితో ఒకయువతి రతిక్రీడలు సలుపవచ్చును అన్నప్రశ్న గంభీరంగా చర్చిస్తారు. వీటి సాంస్కృతిక–ప్రయోజనం ఏమిటి, అన్నప్రశ్న అటుంచుదాం. నానాటికి కుటుంబము విలువలు క్షీణిస్తున్నవి అన్న విచారం మనలో కొందఱికైనా కల్గకపోదు. ప్రస్తుతం అమెరికాలో మత్తుపదార్థాల వాడకం చిన్నపిల్లల్లో ఎక్కువ అవుతున్నదన్న సాంఖ్యనిర్ధారణవల్ల ప్రజలలో కొంత అలజడి చెలరేగింది. కాని చాలమంది తల్లిదండ్రులు "ఆ, మేమేంచేయాలి" అని, "పిల్లలకు కూడ అలాంటి అనుభవం కొంత ఉంటేయేం" అని, "వారికి చెపుతే వారి స్వాతంత్ర్యానికి మేము భంగం కలిగిస్తున్నామేమో" అని అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు!

కుటుంబము విలువలు అన్న సంపద లేక సౌభాగ్యం ప్రతి సంఘానికి, ప్రతి దేశానికి అవసరం. ఈ సూచనను అనేకవిధాలుగా సమర్థించవచ్చును.

తొలుదొల్తగా, కుటుంబము సంఘానికి పునాది. భౌతికంగా చూసినా, సంఘం కుటుంబాల సముదాయం. ప్రతిపూస నిష్కళంకమైతే చేరు నిర్మలంగా ఉంటుంది. పుచ్చుపూసలు హెచ్చినకొలది హారముతీరు మనోహరంగా ఉండదు. అంతేకాదు, ఒక పుచ్చుపూస తెగులు దానిదొక్కటిదే; విలువలు జారిన కుటుంబం మిగత కుటుంబాలను కూడ చెఱుస్తుంది, పరస్పర వ్యవహారాలవల్ల, ముఖ్యంగా పిల్లల అటు–ఇటు–తనంతో.

రెండు: పిల్లలకు బీజప్రాయంగా సాంస్కృతిక ధ్యేయాలు, ప్రవర్తన పద్ధతులు కుటుంబ పారస్పర్యంలో అలవడుతాయి. సుమారు అయిదు ఏళ్ళవఱకు – కె.జి. , బేబీసిట్టరు అవస్థలను తప్పించి – ఉన్న పిల్లలకు స్కూలుకు వెళ్ళేముందే ఎన్నో జీవితపు విలువల విత్తులు హృదయంలో నాటబడి ఉంటాయి. మీరు వింటూనే ఉంటారు, చెడ్డవారిని, దొంగలను, హంతకులను, లైంగిక బలాత్కారం చేసేవారిని గుఱించి చర్చించటంలో వారి చిన్ననాటి దైనందినక్రమాలెలా ఉన్నవో, ఇంటిలో తల్లిదండ్రుల లేక అన్నదమ్ముల, అక్కచెల్లెండ్ర వలన వారికి ఏయేవిధమైన దౌర్భాగ్య–అనుభవాలు కలిగియుండేవో, ఈవిధమైన విషయాలు పెల్లగిస్తారుగదా. ఇది కేవలం సాంఘిక శాస్త్రజ్ఞుల పట్టాల వినోదంకోసం కాదు; ఇందులో త్రోసివేయరాని సత్యం ఉన్నది, కుటుంబంయొక్క ప్రభావం, కుటుంబము విలువలు వారి బాల్యాంతర జీవితసరణిని అర్థం చేసికొనటంలో ముఖ్యమైన సాధనాలు. మీరు వినియేఉంటారు, "తోటకూరనాడే చెప్పక పోయినావా" అన్న సూక్తి.

చిన్నప్పుడు, తరువాత కూడ – ఉదాహరణకు క్రొత్తకోడలు వచ్చిన తొలిదినాలలో, బహుముఖంగా కుటుంబము విలువలు వ్యక్తుల హృదయాలకు హత్తుకొనిపోతాయి. మీరందఱకు ఇది అనుభవైకవేద్యమే; "ఇది మన విలువ"అని వాచ్యం చేయనక్కరలేదు, చాలవఱకు అందఱి ప్రవర్తనక్రమంలో అది వ్యక్తమవుతుంది. అంతేకాదు, చెప్పినదానికన్న చూచి గ్రహించిన విలువల సార్థక్యం ఎంతో ఎక్కువగా ఉంటుంది. ఇది ఎన్నోరంగాలలో సంభవమవుతుంది. ఇంటికి వచ్చి భోజనానికి కూర్చునేముందు గుడ్డలు మార్చుకొనటం, కాళ్ళు చేతులు కడుగుకొనటం, మొదలయినవి ఆరోగ్యసంబంధమైన చిన్న ఉదాహరణలు. భోజనానికి ముందు భగవత్ప్రార్థన చేయటం (క్రమంగా నీరసిస్తున్న) సద్ప్రవర్తనకు దోహదం. వినాయకచవితినాడు అందఱు కలిసి పూజచేయటం, వరలక్ష్మీవ్రతం శ్రావణ శుక్రవారం నాడు చేయటం, ఉత్తరాయన ప్రవేశంలో, మకర సంక్రాంతికి వచ్చి స్వర్గంలోఉన్న పూర్వికులకు తర్పణం చేయటం, ఇవన్నీ సహజమైన జీవన విధానాన్ని కుటుంబ సభ్యులలో ప్రేరేపిస్తాయి. ఇవి మతసంబంధమైనవని ఆధునికులు ఈసడించనక్కఱలేదు. ప్రతి సంఘంలోను ఇలాంటి పంచాంగక్రమ కార్యకలాపాలు ఉన్నాయి.

నైతికరంగంలో కుటుంబం అందఱి సభ్యులలో కలిగించే స్పందన ప్రస్ఫుటంగా ఉంటుంది. తండ్రి వృత్తిగతంగా సరసజీవి అన్న విశ్వాసం హృదయంలో

నాటుకొన్న పిల్లవాని జీవనక్రమము, అలాంటి అదృష్టం లేని వాని జీవితక్రమము, భిన్నంగా ఉంటాయి. అబద్ధం ఆడరాదు, దొంగతనం చేయరాదు, పరులను దూషించరాదు, అన్న సూత్రాలను పుస్తకాలలో చదివినా, తన ఇంటిలో తన కుటుంబసభ్యులే అందుకు వ్యతిరేకంగా సతతం ప్రవర్తిస్తుంటే, పెరుగుతున్న పిల్లవానిలో (పిల్లలో) నైతిక వ్యతిఏకతలు చెలరేగి, మాంద్యం పెరుగుతుంది. నేటి సంఘాలలో మనకు గోచరించే అనేక అవినీతులకు ప్రధానహేతువు వాటి కుటుంబాలలో విలువలు క్షీణించటమే.

కుటుంబము విలువల ప్రసక్తిలో కళాసారస్వత రంగాలను మఱచిపోరాదు. ఏ కుటుంబాలలో సంగీతమంటే లేక నృత్యమంటే ఉత్సాహము, ప్రవేశము ఉంటాయో అందలి బాలబాలికలకు సహజంగా ఆయారంగాలమీద దృష్టి ప్రసరిస్తుంది. పరుష శబ్దాలు నిరంతరం పలుకుతూ ఉండే కుటుంబాలలో పెరిగినవారికి సరళశబ్దాకాంక్ష వెన్నతో పెట్టిన విద్దెలాగా రాదు, ఎంతో కష్టపడి యింటికి భిన్నంగా వాక్కును దిద్దుకోవలసిన అవస్థ కలుగుతుంది.

మూడు: పోనీ, యీ గుణసంపత్తి పాఠశాలలో గడించవచ్చును గదా అని కొందఱు ఊహించవచ్చును. ఊహ మంచిదే కాని, మన పాఠశాలలీనాడు ఎలా ఉన్నవో ఊహించండి, ముందుగా, అమెరికాలోలైనా సరే, ఇండియాలోనైనా సరే. వెనుకటి సాత్త్విక వాతావరణం బోధనాలయాలలో సన్నగిల్లుతోంది. నేనొకనాడు హైదరాబాదులో, రెండేళ్ళక్రితం, నా పూర్వవిద్యార్థి అయిన ఒక ప్రొఫెసర్‌తో కలిసి, అపేక్షకొలది, నేను వెనుక పాఠాలుచెప్పిన గదుల ప్రక్కగా నడుస్తూ చూచినది మీరు నమ్మకపోవచ్చును. నన్ను నమ్ముతారు కాబట్టి, ఈ చెప్పేదికూడ నమ్మండి. ఒక గదిలో ఉపన్యాసకుడు తనమ్రోతలో తాను ఉన్నాడు. ఒక "గూండా" విద్యార్థి (యేనట) హఠాత్తుగా ఆ గదిలోనికి వెళ్ళి మొదటివరుసలో కూర్చున్న ఒక విద్యార్థిని పట్టుకు కొట్టుతున్నాడు. నాతోడు ప్రొఫెసరు, "సార్, మనం వేగంగా తప్పుకుపోదాం రండి" అన్నాడు. "ఎంత దారుణం" అని నేను అచ్చెరువు వెల్లడిస్తుంటే, అతడు అన్నాడు, "సార్, ఇది అంత అసాధారణ కాదు," అని.

మన విశ్వవిద్యాలయాలలో నైతిక ప్రవర్తన, దానిపైని ఉత్సాహం ఎంతగా తగ్గిపోయినవో ఒక ఇటీవలి విషయం తెలియచేస్తుంది. మా "వేమూరి చంద్రావతీ రామనాథం ఛారిటబుల్ ట్రస్టు" తరఫున ఏదైన కార్యక్రమం తిరుపతి పద్మవతి మహిళా విశ్వవిద్యాలయంలో నెలకొల్పవలెనన్న తలపుతో క్రిందటి జనవరిలో అచ్చటి వైస్ ఛాన్సలర్‌ను కలిసికొన్నాను. ఆమె ప్రొఫెసర్ గీర్వాణి. మా ఫలవంతమైన సంభాషణలో నాకు మహదానందం కల్గించిన సూచన ఆమె దగ్గఱనుండియే వెలువడింది: "ఈ రోజులలో విద్యార్థులలో నైతిక దృక్పథం లోపిస్తున్నది, అది పెంపొందించే కార్యక్రమమేదైనా ప్రవేశపెట్టగల్గితే మంచిది" అని. క్షణం ఆలోచించకుండా ఒక నైతిక పునరుజ్జీవన పథకం మా ట్రస్టు ధనసహాయంతో నిర్ణయించాము.

ఈ విషయాలు ఎందుకు వ్రాశానంటే, కుటుంబాలు పిల్లలకు నైతికరంగంలో చేయవలసిన సహజ పరిపోషణ, పోనీ, పాఠశాలలో జరుగుతుందనుకొనటం దారుణమైన అవాస్తికత. ఇది గ్రహించి తగురీతిని విలువల పెంపుదలలో కుటుంబాలకు గల నిరుపమానమైన స్థానం దృఢంగా పునస్థాపన చేయవలసి ఉంది.

అయితే కుటుంబాలలో – చాలదేశాలలో–తమ విలువలను స్పష్టీకరించి తమ సభ్యులందఱిలో, ముఖ్యంగా పిన్నవారిలో అవి పాతుకుపోయేట్లు చేయగల శక్తి కాలక్రమేణ లోపించుతున్నది, ఆర్థికంగా అభివృద్ధిపై అంతస్తులలో ఉన్న దేశాలలో ఒక విధమైన కారణాలవల్ల మిగతవాటిలో మఱొక విధమైన కారణాలవల్ల. అమెరికాలో చూడండి, తెల్లవారి లేచినది మొదలు తల్లిదండ్రులకొకే పరుగు – రవాణాకు, ఉద్యోగవిధులకు, పిల్లలను శిశుసంరక్షణ లేదా వ్యాయామ, క్రీడాస్థలాలకు చేర్చటానికి, తగ్గింపుధరల వేటకు. ఎన్నో కుటుంబాలలో ఉద్యోగాల ఒడుదుడుకులు, బ్రదుకు బత్తెముకోసం ఏ నలుబది మైళ్ళో కారు నడుపుకు పోవటం, ఇంటిలో ఏ నీటిగొట్టమో చెడిపోతే దాని మరమ్మతుకోసం నానా బాధలుపడటం– ఇలాంటి అనుదిన సమస్యలతో కుటుంబము విలు వలను పిల్లలకు సక్రమంగా అందచేసే అవకాశం లోపిస్తున్నది. పైగా, పిల్లల దులలో స్వంత టి.వీ.లు, టెలిఫోను యంత్రాలు. ఇండియావంటి దేశాలలో బ్రదుకువ్యయం నానాటికి హెచ్చు అవటంచేత, ఏదోవిధంగా డబ్బు చేసికో: లసిన అవసరం ఉన్నట్లు తోచటం వల్ల "ప్రక్కవారు" అలా చేయటం లేదా మనంమ త్రం "అలాగే" చేస్తేయేమి, అన్న ఊహ ప్రబలటంవల్ల, వెనుకటి నిష్కళంక జీవనవిధానం మీద ఆసక్తి చాలకుటుంబాలలో తగ్గిపోతున్నది.

ఈవిధంగా దశాబ్దాలు దొర్లినకొలది కుటుంబానికి విలువలు నెలకొల్పి పిల్లలకు అందచేయగల శక్తి కుంటుడుతోంది. ఇండియావంటి (ఆర్థికంగా) వెనుకబడ్డ దేశాలలో కొంతవఱకు ఈ దుస్థితిని అడ్డుకునే పరిస్థితులు ప్రధానంగా మూడు విధములైనవి ఉన్నాయి: 1 . ఇంకా కొంతవఱకు ఉమ్మడి కుటుంబాలు నిలిచి ఉన్నాయి కనుక ఏ అమ్మమ్మో తాతయ్యో కొంతవఱకు విలువల నిలుపుదలకై ఏదోవిధంగా పాటుపడుతూ ఉంటారు. 2. ప్రక్క కుటుంబాలు తమ జీవిత సరణిని గూర్చి ఎలా అనుకొంటున్నారో అన్న భీతి కొంతవఱకు ఇంకా జీవించి ఉంది, అందువల్ల సాధ్యమయినంత వఱకు తమ కుటుంబము పరపతిని తాము నిల్పుకొనవలెనన్న 'గుబలాటం' ఇంకా ఉంది. 3. మత విషయకమైన ఆచరణలు ఇంకా దృఢంగా ఉండటంచేత, వాటిని పురస్కరించుకొని నేర్చుకునే విషయాలకు చాల కుటుంబాలలో ఉండటంచేత, వాటిని పురస్కరించుకొని నేర్చుకునే విషయాలకు చాల కుటుంబాలలో తావు ఉంది. అయితే క్రిక్కిరిసిన పట్టణ జీవితాలలో ఈ పరిస్థితులు కూడ మారుతున్నాయి.

తుదిలో ఒక నిర్వచనాత్మక–అంశం గమనించుదాం. ఇంతవఱకు కుటుంబము అని మనం వ్యవహరించిన సంస్థయొక్క స్వరూపం ఏమిటి? సూక్ష్మంగా చెప్పవలెనంటే, తాను తన భార్య, తన తల్లితండ్రి, తన పిల్లలు–ఈ మూడుతరాలు కలిసి కుటుంబంగా వ్యవహరించవచ్చును. కాలక్రమేణ, కొన్ని దేశాలలో మఱింతగా, తల్లితండ్రి తరము, పెరిగిన పిల్లల తరము కూడ విడి అయిపోతున్నాయి–మొదటిది తమ పిల్లల మనస్థితిని బట్టి, రెండవది ఆ తరమువారి స్వాతంత్ర్యేచ్ఛను బట్టి. ఈవిధంగా నైతికంగాను, ఆధ్యాత్మికంగాను, అనుభవమార్గంలో గ్రహింపుదృష్ట్యా, కుటుంబము అన్న వ్యవస్థయొక్క శక్తి తగ్గిపోతోంది. ఇది నాగరగత ఫలితం కావచ్చును. కానిదాని మూల్యం అత్యధికం.


కుటుంబము విలువలు అన్న పదానికి కూడ నిర్వచనాత్మకమైన అర్థవివరణ అవసరమనుకుంటాను. అది ఒక కుటుంబానికున్న ధనశక్తిని, ఆర్థికమైన అంతస్తును సూచించే పదంకాదు. గర్వభూయిష్ఠమయిన అహంకా ప్రవర్తనలను సూచించే పదము కూడ కాదు. కేవలము కొందఱు వ్యక్తులు శారీరక కారణాలవల్ల కలిసి ఉండవలసిన సంస్థగా దానిని అర్థంచేసికొని, అలాటి ఆప్తుల పారస్పర్యంలో చెలరేగవలసిన విలువలు–నిజంగా విలువగల విలువలు–కొన్ని ఉన్నాయి, అని, అవి కుటుంబమార్గంగా కాక మిగత మార్గాలలో అబ్బుతాయి అనుకొనటం సంశయాస్పదమయిన ఆశ, అని మనం అర్థం చేసికోవాలి. కనీసం, నా ఉద్దేశ్యం అది.

కుటుంబము సంఘానికి పునాదియైన సంస్థ. కుటుంబముగా అది ఎన్నో నైతికధ్యేయాలను తన సభ్యులలో రేకెత్తిస్తుంది. ఆవిధంగా అది సంఘంయొక్క సమగ్రతకు, పటిష్ఠతకు, సమంజసత్వానికి దోహదమిస్తుంది. ఇదే కుటుంబము విలువ అన్నపదానికి నిశ్చితార్థం. కుటుంబాలు పరిమళిస్తే సంఘం సజీవంగా ఉంటుంది. కుటుంబాలు చితికితే సంఘం అతుకులబొంత అవుతుంది...... ★

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.




*Interest savings are based on a 30 year, $100,000 loan with an interest rate of 8.875% and a total payment of $1,100.*

**U.S. MORTGAGE LENDERS**
INCORPORATED

---

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)


**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

---

# Home Owners




$ave
$50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

Without **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL:
908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)



– Vishnu Ganta, 9th grade


**NU DESIGNS**
**Where Creativity Blooms!**
**Parsippany, NJ**

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

- *Wedding Mantapams
- *Distinctive Arches & Props
- *New Innovative Fresh Floral Design
- *Unique Hall & Stage Decorations
- *Custom Silk Floral Designs
- *Balloon Arches and Centerpieces
- *Customized Gifts

**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

***Unbeatable Wedding & Reception Packages Available***

Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar **(201) 884-0885**



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| 1942 | **Northwestern Mutual** | 1 |
| 1943 | **Northwestern Mutual** | 1 |
| 1944 | **Northwestern Mutual** | 1 |
| 1945 | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| 1947 | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| 1958 | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| 1962 | **Northwestern Mutual** | 1 |
| 1963 | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| 1970 | **Northwestern Mutual** | 1 |
| 1971 | **Northwestern Mutual** | 1 |
| 1972 | **Northwestern Mutual** | 1 |
| 1973 | **Northwestern Mutual** | 1 |
| 1974 | **Northwestern Mutual** | 1 |
| 1975 | **Northwestern Mutual** | 1 |
| 1976 | **Northwestern Mutual** | 1 |
| 1977 | **Northwestern Mutual** | 1 |
| 1978 | **Northwestern Mutual** | 1 |
| 1979 | **Northwestern Mutual** | 1 |
| 1980 | **Northwestern Mutual** | 1 |
| 1981 | **Northwestern Mutual** | 1 |
| 1982 | **Northwestern Mutual** | 1 |
| 1983 | **Northwestern Mutual** | 1 |
| 1984 | **Northwestern Mutual** | 1 |
| 1985 | **Northwestern Mutual** | 1 |
| 1986 | **Northwestern Mutual** | 1 |
| 1987 | **Northwestern Mutual** | 1 |
| 1988 | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| 1990 | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

**F96078306**: Telugu Brahmin parents invite correspondence for their daughter 34/5'4", fair complexion, never married, health professional, working in East Coast, raised in U.S. and US citizern from Telugu Brahmin gentlemen, non-smokers with good family background. Pl. respond with biodata and a recent photo to the following address.

**F96098404:** Parents invite alliance from South Indian families, a suitable, highly educated professional male for their beautiful US-MD daughter, 25, 5'4", doing residency in US. Please send returnable photo, biodata and horoscope to the following address.

**F96098504:** Telugu Brahmin Physician family invites correspondence for their daughter, brilliant, accomplished, US-raised 25/5'8", beautiful, professional from tall, handsome medical/professionals. Please respond with photo and biodata to the address given below.

**F96118602:** Alliance invited from employed and professional boys for 28 yrs/5'2", BDS from educated Naidu/Balizj family. Currently in Bangalore and planning to be in USA during Spring'97. Reply w/photo and biodata to: P.O.Box 5306, Beaverton, OR 97006.

**F96118702:** Uncle well settled in US invites corrspondence from well settled Vaishnava boys for a beautiful 22 yrs, 5', BVSC & AH, graduating in March 1997 in India. Pl. reply with photo to the following address.

**F96118802:** Uncle, well settled in US invites correspondence fromwell settled vaishnava boys for a beautiful 23, yrs. 5'2", Diploma in Computer Sciences and working in India. Pl. reply with photo to the following address.

**M96096404:** Parents seeking suitable alliance from highly educated girl, 24-27, from USA for their US-MD tall, handsome son doing third year residency. Please send returnable photo, biodata and horsocope to the address given below mentioning the box number.

**M96096504:** Telugu Brahimin Physician family invites correspondence for their son, smart, handsome, athletic, US-raised, 27/5'11" professional (MBA) from tall, beautiful professional girls. Please reply with biodata and photo to the address given below mentioning the box number.

**M96096604:** Telugu Brahmin Vaideeki Bharadwaja parents invite alliance for their son, 24 yrs, traditional, 5'4", in Medical School graduating in June 1998. Please respond with family data, horoscope and phto to the address given below.

**M96116702:** Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8½", fair complexion, green card holder, software systems qualified and working for an international company in Atlanta. Pl.Cl. (610) 391-1473.


**M96116802:** Telugu brahmin parents (Atreyas Gotram) currently in USA are looking for a match for their son, 29 yrs. B.Tech IIT, MS in Mech. Engg. and Computer Sciences and employed near San Francisco. The girl should be from Telugu Brahmin Family, 23-27 yrs. and studying or working in USA. Pl. Cl. (573) 445-3162 or (314) 928-6780.

**M96126901:** Parents invite correspondence from Telugu Brahmin girl for alliance for their son, 31 yrs, computer consultant in a reputed firm in Long Island, NY. Call 516/ 928-9868.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**



తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

Office Hours By Appointment

136-30 Sanford Avenue, Suite B
Flushing, NY 11355

(718) 358-3100

# అంతర్లోకన

ప్రసాద్ తూములూరి. కొలంబస్. ఒహాయో

జీవితంపొడుగునా. అతిసామాన్యజీవనం సాగిస్తూవచ్చినా. ఒకేఒక్క ఉదాత్తమైన మహత్కార్యంతో కొంతమంది. తమ జీవితాలకు పరిపూర్ణసార్ధకత సాధించుకోవడమేగాకుండా. ఆచంద్రార్కమైన యశస్సుని సాధిస్తూవుంటారు. అలాంటివారి గురించి చూచాయగా విన్నాకూడా. హృదయం జలదరిస్తుంది, కళ్ళుచెమరుస్తాయి, మనలోమనకి తెలియరాని తపన పుడుతుంది. తన తొమ్మిదేండ్ల వయస్సునుంచీ, తనభృత్యం తాను సంపాదించుకుంటూ. సాదా చాకలిపనిలో, డెభ్భయ్యయిదేండ్లుగా ఒంటరిజీవితం గడిపిన ఒక వృద్ధఆఫ్రోఅమెరికన్‌వనిత. తను కూడబెట్టి ఆదాచేసిన సొమ్మునంతా(250,000 డాలర్లదాకా), యువతరపు ఆఫ్రోఅమెరికన్ ఆడపిల్లల చదువుసంస్కారాలకొరకుగా ఒకవిశ్వవిద్యాలయంలో ఉపాధివేతననిధిగా యేర్పాటుచేసిన వైనం వార్తగా విన్నప్పుడు నాలో కలిగిన హృదయస్పందన ఫలితమే యీ నా “అంతర్లోకన” గీతం! బరువైనభావాల్ని వ్యక్తపరిచేందుకు, భాషాపరిమళంకూడా వుండాలన్న సూక్తిననుసరించి. కొంతగ్రాంధికమైన భాషను కూడా వాడ్డం జరిగింది. సహృదయులర్ధంచేసుకుంటారని భావిస్తాను. క్లిష్టమైన పదాలకు చివర్లో అర్ధసూచిక జతకూర్చాను. మీకందుబాటుగా వుండేందుకు.

వ్రాయునపుడున్నది. నిజమైనఆర్తి,
వ్రాసినవెనుక మరి. మదికోరు కీర్తి!

“ఎంత తీక్ష్ణరచన”! “ఏమి పరిశీలన”!
కాచివడబోసినటు కరకుసత్యమును
పాటగా బహులెస్స పలికినావం”టూ
పదిమంది చదివి నను పొగడాలని.
మెచ్చి మేకతోలో. చర్చించి శాలువయొ.
కప్పి. గుట్టిప్పి. నాపుట్టె ముంచాలనీ!

ఏమున్నదట ప్రతిభ? ముందులేని శోభ?
ఎందరెంతమంది యెఱిగింపలేదట?
చర్వితచర్వణమే. చీకుచింతల గాధ!
బావిలో కప్పలా యీ భావుకుని బోధ!

కామన నాలోన కావలసినంతే!
నవతపై ఆసక్తి నగమంత!
శింజినిప్రయోగింప శివమెత్తి నిలబడి.
నీహారమైపోయి నిలువునా కరగితి!
నిప్పుచ్చులైపోతి. నిరతిమనము లేక!

“ఇంచుకవదంశమే. ఎదలోని కోర్కె;
స్నిగ్ధసౌదామినియె. నా మనోబర్హిణి;
ఊహలసరశేమొ. ప్రణితద్యుతిదీపనము;
సరాశవల్లరి, నాహృదయారవిందము;
సరశధారావాహ. విరశిలేఖనము;
విదితప్రఖ్యప్రభవప్రక్రమాంకురము!”

అని నాకునేనే మురిసిపోనూవచ్చు -
ఐపులేకుండానే. అంతరించనూవచ్చు!
ఎంతతెలుసని నాకు. ఏమని తెలుసు?
భూమిపైగల భూరిగాధలెన్నో!
విజ్ఞానమెంతో. వైవిధ్యమెంతో!
సమగ్రశోధనాసాభ్యుదయమెంతో!
మానవులమనుగడల మనికితములెన్నో!
సృష్టిలో సృజనమా సహజస్పందనలెన్నో!
సమష్టి సేవాత్మ సమదర్శనెంతో!

ఏదిచేపట్టినను. ఎడతెగకశ్రమియించి
ఎత్తుపల్లములన్ని, ఏకధాటిగ చూసి.
ఏకాగ్రమనముతో. ఫలసాధనముచేసి
జగత్ప్రగతికి తాము జయము చేకూర్చిన
జగజెట్లముందసలు నాకున్నదేపాటి?
వివేకమున్నదా? విజ్ఞానమున్నదా?
వెనుదిరిగిపోని. వంకరలులేని.
వ్యక్తత. వ్యాసంగ. వ్యాసక్తమున్నదా?
వ్యామోహ. వ్యాయత. వదరుతనము దప్ప?
విక్షోభమనము. విక్షేపకామనము!

కళ్ళుత్రిప్పి చూసి పరికించలేను.
మనసువిప్పి తెలిసి మనితుడవలేను!
దీరఘదర్శనతోడ. దీరఘదృష్టితోడ
దిగంతరమ్ముల తిలకించలేను!

శాస్త్రపరిశోధనా సారస్వతమె గానీ,
నిరతి సేవాశీల నిష్కామమే గానీ,
ప్రకృతి పరిశీలనా పాటవమ్మే గానీ,
కళాభ్యాసమే గానీ, కనకార్జనయె గానీ,
కష్టించి కృషిచేసి కార్యసాధనవొందు
కర్మఠుల కొనగోటికైన సరిపోలని
నేను తెలిసినదెంత? నేను తూచినదెంత?

నిగ్రహమదియెంత? నిలకడయెంత?
నిశ్చయసాధనము, నాకున్నదెంత?
నైమిత్తికాఢ్యత నాకు దొరికినదెంత?
నిష్ఫలాపేక్షిత నియతి నిరతులెంత?
నిర్ధార్యుడను గాను! నిర్లేపుడను గాను!
నిర్విచారుడ గాను! నిలువరిని గాను!

ఆదిశంకరస్వామి, అంబేద్కరయ్య,
ఐన్‌స్టీనాచార్య, అమ్మతెరీసా,
ఆల్బర్ట్‌ష్వైట్జర్, అబ్రహాంలింకన్,
మార్టిన్‌లూథర్, మహాత్మగాంధి,
వివేకానందుడు, వ్లాదిమిర్ లెనిన్,
మావ్‌సేటుంగ్, మెండేలా నెల్సన్,
మచ్చుకు స్మరణార్హమాన్యులు, వారు!
అచ్చనౌ మననీయమాననీయులు, వారు!
మానవసేవలో మహితమౌ త్రోవలో
మనుగడ సాగించు మేలుబంతులు, వారు!
మహనీయ మహదాత్మ్య మానవదేవులు!

అంతవరకెందులకభివంద్యులనునుజూడ!
కళ్ళువిప్పిచూడ కనిపించువారుండ?
కార్మికులైయుండి కర్మిష్ఠబుద్ధితో
కష్టపడిజీవించి కర్మణ్యులైబ్రతికి
కూడబెట్టినదంత తామనుభవింపక
ముందుతరము యువత మేలుమదిగోరి
ఉపవేతనమ్ముల ఉపాధి కల్పించి
ఉర్విగర్వించేటి ఉత్తమజీవనము,
ఉదాత్తమానసఉద్యమోద్గములతో
గడపుచు, గర్వపడు నిరక్షరాస్యులతో
పోల్చుకొని చూచిన పొడగట్టునదియేమి?
ధన్యత వారిది, ధనవంతులదికాదు!
మాన్యతవారిది, మనీషులదికాదు!
మర్మమెఱుగని ధర్మకార్యమ్ము వారిది!
కర్మశీలముతోడ కృతపుణ్యులైనారు!
సార్థకజన్మమును సాధించినారు!
అనన్యమానవతకంకితులు వారే!

---

అర్థసూచిక:
అంతర్లోకన: Introspection; ఆర్తి : Emotion; శింజిని: వింటినారి; నీహారము: మంచు; నిరతి: అమితాసక్తి; అవదంశము: Every thing that excites thirst or appetite; స్నిగ్ధసౌదామిని: Intense lightning; బర్హిణి: నెమలి; ప్రణితద్యుతి: వ్యాపించిన వెలుగు; సరాళవల్లరి: చక్కని పూలగుత్తి; సరళధారావాహావిరళలేఖనము: Mellifluent writing; విదితప్రఖ్యప్రభవప్రక్రమాంకురము: Well recognizable, original creative writing or thoughts; మనికితము: దుఃఖము; సమదర్శి: అన్నింటినీ సమంగా చూసేవాడు; వ్యక్తత: స్పష్టత; వ్యాసంగము: విద్యాకృషి; వ్యాసక్తత: అమితాసక్తి; వ్యాయతము: విస్తారమైనది; విక్షోభము: వ్యాకులము; విక్షేపము: విసరివేయబడినది; మనితుడు: తెలియబడినవాడు; కర్మఠుడు: కర్మనిష్ఠుడు; నియతి: నియమము, ఆత్మనిగ్రహము; నైమిత్తికాఢ్యత: Being in the right place at right time and in right company. నిదిధ్యాసము: Concentration; నిర్ధార్యత: సుఖదుఃఖాదులకతీతమైన పట్టుదల; నిర్లేపుడు: నిరహంకారి; నిర్విచారుడు: నిశ్చింతుడు; నిలువరి: స్థిరుడు; అభివంద్యులు: నమస్కరింపదగినవారు; కర్మిష్ఠులు: పనిలో సమర్థులు; కర్మణ్యులు: తెలివిగ ప్రవర్తించువారు; ఉద్యమోద్గమము: Revolutionary Thinking మనీషులు: Scholars.

ఓం సర్వేజనాస్సుఖినోభవంతు! ఓం తత్సత్!

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________
Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________
Last First

______________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________
No. Street

______________________
City State/Zip Code

PHONE: ______________________
Home Office

OCCUPATION: ______________________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:______________________ DATE:___________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
D 450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

______________________

## 2nd Convention of World Telugu Federation, December 27- 29, 1996, Hyderabad, India

Work is progressing briskly on the convetion. An office is set up at Kakatiya Hotel, Hyderbad. Representatives from several countries are participating. The convention is focussed on cultural , youth and technology exchange and investment opportunities. In addition, literary and cultural programs, industrial seminars aimed at selected and specific industries, industrial exhibition and special tours for benefit of resident and non-resident Telugus are planned. Several committees are formed. Hotel rooms are booked at concessional rates. Your participation to make the convention a success will greatly be appreciated. **It is requested** of the affiliated organizations to publicize the news about the convention, to solicit and encourage participation. **In order to plan** and effectively organize hospitality for the participants your early response will be greatly appreciated.

For further information please contact:
Mr. U. Visveswar Row
Secretary-General, World Telugu Federation
143 Habibullah Road, T'Nagar
Madras - 600 017, T.N., India
Phone: inter.+ 91- 44- 826 4232
Fax: inter + 91- 44 -825 6971 (Attn.: x 263)

## ప్రపంచ తెలుగు సమాఖ్య ద్వితీయ సమ్మేళనము

*డిసెంబరు 27–29, 1996, హైదరాబాదు, ఆం.ప్ర*

ఈ సమ్మేళనపు పనులు చురుకుగా జరుగుతున్నవి. కాకతీయహోటలులో ఆఫీసు ఏర్పాటుచేయబడింది. ఎన్నో దేశములనుండి ప్రతినిధులు వస్తున్నారు. ఈ సమ్మేళనములో పరస్పర సాంస్కృతిక, యువజన, సాంకేతిక, పెట్టుబడుల విషయాలకు ప్రాధాన్యతనివ్వబడుతూండడం మీకు విదితమే. ఇవేగాక, పెక్కు సాంస్కృతిక, సారస్వత కార్యక్రమాలు, వాణిజ్య, పరిశ్రమ చర్చాసభలు, వాణిజ్య ప్రదర్శన, ఆంధ్రులకు, ప్రవాసాంధ్రులకు ప్రత్యేక పర్యటనలు మున్నగువాటికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఎన్నో హోటలుగదులు ప్రత్యేకంగా కేటాయించబడ్డాయి. మీరందరూ ఈ సమ్మేళశములో పాల్గొని దిగ్విజయం గావించగలరని ఆశిస్తున్నాము. ప్రపంచ తెలుగు సమాఖ్య అనుబంధ వ్యవస్థలు ఈ సమ్మేళనవమును గురించి విరివిగా ప్రచారణ జరిపి, ఎక్కువ సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనుటకు ప్రోత్సాహించమని కోరుతున్నాము. వస్తున్నవారికి తగిన వసతులను రూపొందించడానికి మీ అంగీకారవివరాలను త్వరలో పంపించగలరని వినతిస్తున్నాము.

**Mr. M. Chittaranjan**, Secretary, WTF
& Coordinator, 2nd Convention of WTF
Plot No. 1182 A, Road No. 45, Jubilee Hills
Hyderabad - 500 033, A.P., India
Phone: inter. + 91 40 248 574
Fax:inter.+ 91 40 842 997. Attn: M. Chittaranjan




• **22 kt. GOLD SETS**
**EXCLUSIVELY DESIGNED**
**With.**
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**•CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**

**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching*
- *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS** and mail to the address below:

## ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*



Sekhar Vemparala MBA, CFP

## American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*


**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**


AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents